**విలేఖరులు కావలెను**

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 201 | శుక్రవారం, ఫిబ్రవరి 21, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2



## పకడ్బందీ వ్యూహాలతో పనిచేయాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కావాలి

50 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని పెట్టండి

ఓటర్లు పోలింగ్ బూత్‌కు వెళ్లేలా చూడాలి


కాంగ్రెస్ నేతలతో సమావేశంలో సీఎం రేవంత్

హైదరాబాద్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పకడ్బందీ వ్యూహాలకు పదును పెడుతోంది. పార్టీ నేతలు, కేడర్‌ను సిద్ధం చేస్తోంది. కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్-మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికలపై వరుసగా రెండోరోజు గురువారం కాంగ్రెస్ పార్టీ జూమ్ సమావేశం నిర్వహించింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపు కోసం పకడ్బందీగా ప్రచార వ్యూహం రూపొందించుకోవాలని, ప్రతి 50 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమించాలని సూచించారు. యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు గ్రామ స్థాయి నుంచి వ్యూహాలు రచించాలని, ఓటర్లకు మంచి అభిప్రాయం ఉన్నప్పటికీ వారిని పోలింగ్ బూత్‌కు తీసుకెళ్లి ఓటు వేయించేలా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులకు విస్తృతంగా ప్రచారం చేయాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జీలు పూర్తి స్థాయిలో వ్యూహాత్మకంగా పని చేయాలని కోరారు. మొదటి, రెండో ప్రాధాన్యత ఓట్లను కూడా సీరియస్‌గా తీసుకోవాలని, ఎలిమినేషన్ ప్రక్రియలో ప్రతి ఓటు చాలా కీలకమైందని సీఎం చెప్పారు. ఓటర్ మ్యాపింగ్ చేయడం, ఓటర్లను ప్రత్యేకంగా కలవడం లాంటి అంశాలు చాలా ముఖ్యమైనవని, ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని చెప్పారు. గాంధీభవన్‌లో కంట్రోల్ రూమ్ పెట్టి నిరంతరం

(మిగతా 2వ పేజీలో)

## మిర్చి ధర పతనంపై కేంద్రంతో మాట్లాడా...

## ఆందోళన వద్దు: చంద్రబాబు



రైతులను ఆదుకుంటామన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతోనే మిర్చి ధర పతనమైందన్న చంద్రబాబు

పోలవరం పురోగతి, కేంద్రసాయంపై జలశక్తి మంత్రితో చర్చించినట్లు వెల్లడి

పోలవరం నీళ్లు బనకచర్లకు తీసుకెళ్లేందుకు కేంద్ర సాయం కోరామన్న ముఖ్యమంత్రి

వృథాగా సముద్రంలోకి పోయే నీటినే ఏపీ ఉపయోగించుకుంటోందని స్పష్టీకరణ

ఢిల్లీలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ధరలు తగ్గడంపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ధరలు భారీగా పడిపోయాయన్నారు. గతంలో అంతర్జాతీయ మార్కెట్ బాగుండటంతో రైతులకు మంచి ధర వచ్చిందన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతో ధరలు పడిపోయాయని, మిర్చి రైతుల సమస్యలను కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లానని ఆయన అన్నారు. కేంద్రమంత్రి పర్యటనలో ఉన్నందున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల సమస్యలను వివరించినట్లు తెలిపారు. శుక్రవారం అధికారులతో కేంద్రమంత్రి సమీక్ష నిర్వహిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మిర్చి ధర పతనంపై సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. ఈ యేడాది

(మిగతా 2వ పేజీలో)

## విద్య.. కేంద్ర గుత్తాధిపత్యం కాదు

ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్‌తో నడపలేరు

రాష్ట్రాల హక్కులు హరించేలా యూజీసీ మార్గదర్శకాలు

తిరువనంతపురం విద్యా సమ్మేళనంలో భట్టి విక్రమార్క



హైదరాబాద్: భారత రాజ్యాంగంలో విద్య ఉమ్మడి జాబితాలో ఉందని, దానిపై కేంద్ర ప్రభుత్వ గుత్తాధిపత్యం పనికిరాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యపై కేంద్రానికి గుత్తాధిపత్యం కట్టబెట్టేందుకే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చిందని ఆరోపించారు. రాష్ట్రాలు తమ సొంత విద్యావిధానాన్ని రూపొందించుకోవడానికి అధికారం ఉండాలని అభిప్రాయపడ్డారు. విద్యా వ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని తేల్చి చెప్పారు. కేరళ ప్రభుత్వం తిరువనంతపురంలో గురువారం నిర్వహించిన జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో భట్టి మాట్లాడారు. 'యూజీసీ నిబంధనలు మీరు బిల్లు చెల్లించాలి కానీ

(మిగతా 2వ పేజీలో)



## ఆధారాల్లేకుండానే కేసులు నమోదు

ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించిన కేటీఆర్

## ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణం

రాంలీలా మైదానంలో ఘనంగా కార్యక్రమం

మంత్రులుగా మరో ఆరుగురి ప్రమాణస్వీకారం





న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. గురువారం రాంలీలా మైదానంలో అట్టహాసంగా ఈ కార్యక్రమం జరిగింది. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. మంత్రులుగా పర్వేశ్ వర్మ, కపిల్ మిశ్రా, మన్‌జీందర్ సింగ్ సిర్సా, ఆశిష్ సూద్, రవిందర్ ఇంద్రాజ్ సింగ్, పంకజ్ సింగ్ సైతం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పలువురు కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భారీగా బీజేపీ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. అనంతరం సచివాలయంలో రేఖా గుప్తా సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం మొదటి మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ రిపోర్టులను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ఇందులో నిర్ణయం తీసుకున్నారు. కాగా, కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు పూర్తయ్యింది. ఆర్థిక, రెవెన్యూ శాఖలను సీఎం రేఖా గుప్తా తన వద్ద ఉంచుకున్నారు.

### వచ్చే నెల నుంచే మహిళలకు 2,500

వికసిత్ ఢిల్లీ కోసం ఒక్క రోజు కూడా వృథా చేయకుండా తన ప్రభుత్వం పని చేస్తుందని సీఎం రేఖా గుప్తా చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని, మార్చి 8న మహిళా దినోత్సవం నుంచి మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చే పథకాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. గత పదేండ్లలో ఢిల్లీ ప్రజల సొమ్ముకు గత ఆప్ ప్రభుత్వాన్ని జవాబుదారీగా మారుస్తామని తెలిపారు.

### నాటి బహిష్కృత నేతే.. నేటి ఢిల్లీ స్పీకర్

ఆప్ హయాంలో విపక్ష నేతగా వ్యవహరించి అసెంబ్లీ నుంచి బహిష్కరణ, మార్షల్స్ చేతిలో గెంటివేతకు గురైన మాజీ ప్రతిపక్ష నేత విజేందర్ గుప్తా ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ కానున్నారు. 2015, 2016ల్లో ఆయనను మార్షల్స్ సభ నుంచి ఈడ్చుకెళ్లినంత పనిచేశారు. ఆయనను అసెంబ్లీ నుంచి స్పీకర్ బహిష్కరించడంతో మార్షల్స్ బలవంతంగా బయటకు లాక్కెళ్లారు.

## బీఆర్ఎస్ పాలనలోనే 'కృష్ణా'లో అన్యాయం: ఉత్తమ్



# మిర్చి ధర పతనంపై కేంద్రంతో మాట్లాడా... ఆందోళన వద్దు: చంద్రబాబు



12 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి సేకరించాల్సి ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి మార్కెట్‌కు వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. దాదాపు 5 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది రాష్ట్రంలో మిర్చి సాగైందని, ఎప్పుడూ లేనంతగా రేట్లు పడిపోయాయని ఆయన అన్నారు. ఏ పరిస్థితిలోనూ రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరామని ముఖ్యమంత్రి తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారని, సాగు ఖర్చులను లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలని అన్నారు. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరామని అన్నారు. దీనిపై శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత స్పష్టత ఇస్తామని కేంద్రమంత్రి చెప్పారని ముఖ్యమంత్రి తెలిపారు. ఏ విధంగానైనా రైతులను ఆదుకోవడమే ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. శనివారం వ్యాపారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి ధరల పతనానికి కారణాలు తెలుసుకుంటామని ఆయన చెప్పారు. ఇప్పటికే కేంద్రానికి మూడు సార్లు లేఖలు రాశామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా అధికారులు వచ్చి కేంద్ర అధికారులతో మాట్లాడారని అన్నారు. మిర్చి రైతులను ఆదుకోవాలని కోరడానికి ఢిల్లీకి వచ్చామని, రైతులు నష్టపోకుండా ఏం చేయాలో అది చేస్తామన్నారు.

### రైతులను పట్టించుకోని వారు మాట్లాడుతున్నారు

పంటలకు సంబంధించి ధరలు ఒక్కోసారి తగ్గుతాయని, ఒక్కోసారి పెరుగుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. రైతులకు గతంలో ఏమీ చేయలేని వారు ఇప్పుడొచ్చి మాట్లాడుతున్నారని విమర్శించారు. 2019కి ముందు ధరలు తగ్గితే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.138 కోట్లు విడుదల చేసి మిర్చి రైతులను ఆదుకున్నామని ఆయన తెలిపారు. మళ్లీ డబ్బులివ్వబోయేది ఎన్డీయేనే అన్నారు. బాధ్యత లేకుండా మిర్చి యార్డులోకి వెళ్లారని అన్నారు. ఎన్నికల కోడ్ అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తుందని ఆయన గుర్తు చేశారు. అక్రమాలు చేసే వారికి రక్షణ ఇవ్వాలా? అని ప్రశ్నించారు.

### జల్ జీవన్, పోలవరంపై చర్చ

జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిసి జల్ జీవన్ మిషన్, పోలవరంపై చర్చించినట్లు చెప్పారు. పోలవరం పనులు సజావుగా సాగుతున్నాయని, 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు అన్నారు. నదుల అనుసంధానంపైనా చర్చించామన్నారు. సముద్రంలోకి వృథాగా వెళ్లే నీరు ఉపయోగించుకుంటే రాష్ట్రంలో కరువు లేకుండా ఉంటుందని అన్నారు. పోలవరం నుంచి బనకచర్ల నీళ్లు తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం కోరామని, దీనిపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రతినిధులు కూడా రాష్ట్రానికి వస్తారని చెప్పారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయి నీటిని అందించాలన్నది తమ లక్ష్యమని ఆయన అన్నారు. కానీ గత ప్రభుత్వం ఈ పథకాన్ని ఒక్క శాతం కూడా ఉపయోగించుకోలేదని విమర్శించారు. రాష్ట్రానికి రూ. 27 వేల కోట్లను కేంద్రం మంజూరు చేసిందని అన్నారు. పైపులైన్ల ద్వారా కాకుండా బోరు బావుల ద్వారా ఇస్తామని చెప్పారు. కేంద్రం ఇచ్చిన రూ.50 వేల కోట్ల నిధులను ఉత్తరప్రదేశ్ ఖర్చు చేసిందని, గుజరాత్‌లో ఇంటింటికీ కుళాయి ద్వారా నీళ్లు నిరంతరం ఇస్తున్నారని వెల్లడించారు. కేంద్రం ఈ పథకాన్ని మళ్లీ నిబంధనలు మార్చి 2028కి పనులు పూర్తి చేయాలని సమయం పెంచిందని అన్నారు. దీని ప్రకారం గతంలో కేటాయించిన రూ.27 వేల కోట్లు మాత్రమే వస్తాయని, రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కుళాయి ద్వారా నీరివ్వాలంటే అదనంగా రూ.54 వేల కోట్లు అవసరమని ఆయన అన్నారు. దీనిపై కూడా కేంద్రంతో మళ్లీ సంప్రదిస్తామని అన్నారు. ప్రస్తుతం రూ.27 వేల కోట్లకు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రాన్ని నిధులు కోరుతామని తెలిపారు.

### తప్పుడు విధానాలతో ప్రజలకు నష్టం

గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ప్రజలు ఏ విధంగా నష్టపోతారో ఈ జల్ జీవన్ మిషన్ ఒక ఉదాహరణ అని చంద్రబాబు అన్నారు. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేశారని గత ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. వాటిల్లో కొన్ని పథకాలకు మేము వచ్చాక మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించి నిధులు ఖర్చు చేసి యూసీలు ఇచ్చామని అన్నారు. కేంద్రం ఇచ్చే పథకాలు ఉపయోగించుకుంటే రాష్ట్రానికి ఎంతో మంచి జరుగుతుందని, కానీ గత ప్రభుత్వ చేతకాని పాలన వల్ల సమస్యలు వచ్చాయన్నారు. వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

### సముద్రంలో కలిసే నీటినే వాడుకుంటున్నాం

నదులు ప్రవహించే వరుసలో చూసుకుంటే ఆంధ్రప్రదేశ్ చిట్టచివర ఉందని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నేను తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక ప్రాజెక్టులు పూర్తి చేసి తెలంగాణకు నీళ్ళందించామని అన్నారు. ఇప్పుడు సముద్రంలోకి వెళ్లే నీరు ఉపయోగించుకోవాలని చూస్తున్నామని, వృధాగా సముద్రంలోకి పోయే నీటిని ఏపీ ఉపయోగించుకునే అవకాశం ఉందని, వాటినే వాడుకుంటున్నామని ఆయన తెలిపారు. ఏపీలో ఎన్డీయే చిత్తశుద్ధితో ప్రజల కోసం పని చేస్తోందని ఆయన అన్నారు.

# బీఆర్ఎస్ పాలనలోనే 'కృష్ణా'లో అన్యాయం: ఉత్తమ్

హైదరాబాద్: కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగింది ముమ్మాటికీ గత బీఆర్ఎస్ పాలనలోనే అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. కృష్ణా జలాలను ఏపీ పాలకులు దోచుకు పోతుంటే అందుకు సహకరించిన బీఆర్ఎస్ పాలకులు.. ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలుచేసేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో ఉన్న 811 టీఎంసీల వాటాలను ఏపీ, తెలంగాణకు పంపిణీ చేసేందుకు 2015 జూన్ 18, 19 తేదీల్లో కేంద్ర జలశక్తి శాఖ సమావేశం నిర్వహించగా, ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీల కేటాయింపులను అంగీకరిస్తూ సంతకాలు చేశారని ఆయన గత బీఆర్ఎస్ పాలకులపై మండిపడ్డారు. 2016లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో సైతం ఈ అన్యాయానికి సమ్మతి తెలిపారని ఆరోపించారు. కేంద్ర జలశక్తి శాఖ, అపెక్స్ కౌన్సిల్, కృష్ణా బోర్డు 2020 వరకు నిర్వహించిన అన్ని సమావేశాల్లో గత ప్రభుత్వం ఈ కేటాయింపులను అంగీకరించి రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలసి గురువారం జలసౌధలో విలేకరుల సమావేశం నిర్వహించి కృష్ణా జలాల విషయంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేసిన ఆరోపణలను ఉత్తమ్ తిప్పికొట్టారు. బీఆర్ఎస్ పాలనలో కృష్ణా జలాల విషయంలో జరిగిన వరుస అన్యాయాల క్రమాన్ని తేదీలతో సహా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 2019%-%22 మధ్యలో ఏపీ ఏటా వరుసగా 653 టీఎంసీలు, 629 టీఎంసీలు, 621 టీఎంసీలను తరలించుకుపోయినా, గత పాలకులు చూస్తుండిపోయారన్నారు.

### ఏపీని అడ్డుకుంటామని కేంద్రం హామీ ఇచ్చింది..

ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోవడంపై తాను ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీకి ఫిర్యాదు చేయగా, ఏపీని అడ్డుకోవడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సీతారామ ప్రాజెక్టుకి ఇప్పటికే తాము 67 టీఎంసీల కేటాయింపులను సాధించామని, నెలాఖరులోగా ప్రాజెక్టుకు సాంకేతిక అనుమతులిస్తామని కేంద్ర మంత్రి మరో హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జీరో వడ్డీ, 50 ఏళ్ల కాలపరిమితితో రుణాలు ఇచ్చేందుకు సంసిద్ధత తెలిపారని వివరించారు.

### సాగర్‌ను ఏపీకి అప్పగించారు..

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని ఏపీ ప్రభుత్వం 2023లో 44 వేల క్యూసెక్కుల నుంచి 92,600 క్యూసెక్కులకు పెంచుకోగా, బీఆర్ఎస్ పాలకులు దానికి సహకరించారని ఉత్తమ్ ఆరోపించారు. అలాగే వెలిగొండ, ఇతర ప్రాజెక్టులను ఏపీ పూర్తిచేసుకునేందుకు కూడా సహకరించారన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాత్రి 2023 నవంబర్ 29న ఏపీ ప్రభుత్వం 400-500 మంది సాయుధ పోలీసులతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు సగభాగాన్ని ఆక్రమించుకోగా, కృష్ణా బోర్డు అనుమతి లేకుండా 5,000 క్యూసెక్కులను విడుదల చేసుకున్నారని, అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలకులు దీనిని చేష్టలుడిగి చూశారని ధ్వజమెత్తారు.

### అన్యాయం చేసింది వారే..

కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసింది హరీశ్‌రావు, కేసీఆర్, మాజీ ఈఎన్‌సీ మురళీధర్‌రావే అని, వారికి ఉరేసినా తప్పులేదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధ్వజమెత్తారు. వారిది దొంగల తెలివి అని, ప్రశ్నించిన వారిని హత్యలు చేశారని ఆరోపించారు.



# కేంద్ర విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయి వీసీలను నియమిస్తాం

## ఎంపీ చామలకు వెల్లడించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాల యాల్లో పూర్తిస్థాయి వైస్ చాన్స్‌లర్ల (వీసీ) ను నియమిస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. ఈమేరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తున్నట్లు తెలి పారు. సెంట్రల్ యూనివర్సిటీల్లో వీసీల నియామకం కోసం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి.. కేంద్రమంత్రికి లేఖ రాశా రు. ఈ లేఖకు స్పందించి ఆయన ప్రత్యుత్తరం రాశారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ఇఫ్లూ, హైదరాబాద్ ఐఐటీ, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం (మనూ)లో బోధన సిబ్బంది నియామకాల్లో ఓబీసీ రిజ ర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకోవాలని మ రో లేఖలో ఎంపీ చామల కోరగా.. శాఖాపరంగా తగిన చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి ప్రత్యుత్తరంలో వెల్లడించారు.

# కృష్ణా జలాలపై సర్కార్ మొద్దునిద్ర: హరీశ్‌రావు



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా నది జలాలను అక్రమంగా తరలిస్తున్నా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ సాగు, తాగునీటి ప్రయోజనాలకు నష్టం కలుగుతున్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయని, వేసవిలో తాగునీటి సమస్య తీవ్రమయ్యే అవకాశముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జైపాల్ యాదవ్‌తో కలసి మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ గురించి పట్టింపులేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి జరిగే నష్టం ఏమిటో తెలుస్తోందన్నారు.

### రోజుకు 10 వేల క్యూసెక్కులు అక్రమంగా తరలింపు

'నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి ఏపీ ప్రభుత్వం మూడు నెలలుగా రోజుకు 10 వేల క్యూసెక్కుల చొప్పున నీటిని అక్రమంగా తరలిస్తోంది. గడచిన 25 రోజుల్లో 60 టీఎంసీల నీటిని తరలించారు. కృష్ణా జలాల్లో ఏపీ తాత్కాలిక వాటా 512 టీఎంసీలు కాగా ఇప్పటికే 657 టీఎంసీలు తరలించింది. తెలంగాణకు రావాల్సిన వాటా 343 టీఎంసీలు కాగా 220 టీఎంసీలు మాత్రమే వాడుకుంది. ఏపీకి మిగిలింది కేవలం 9 టీఎంసీలు కాగా తెలంగాణకు మరో 123 టీఎంసీల వాటా రావాలి. కానీ శ్రీశైలం, సాగర్‌లో అందుబాటులో ఉన్న నీరు వంద టీఎంసీలు మాత్రమే. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి అన్యాయాన్ని అడ్డుకోవాలి'అని హరీశ్ అన్నారు.

### సాగర్‌ను అధీనంలోకి తీసుకోవాలి

'సీఆర్‌పీఎఫ్ బలగాలను ఉపసంహరించుకుని సాగర్ ప్రాజెక్టును తెలంగాణ అధీనంలోకి తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. ఏపీ ఇష్టారాజ్యంగా నీళ్లు తరలిస్తున్నా చంద్రబాబును అడిగే ధైర్యం లేదు, కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము లేదు'అని హరీశ్‌రావు మండిపడ్డారు. 'సాగర్ ఎడమ కాలువ, ఏఎంఆర్ ఎస్సెల్బీసీ కింద సుమారు 9 లక్షల ఎకరాలకు 35 టీఎంసీల మేర నీరు కావాలి. ఖమ్మం, మహబూబాబాద్, నల్లగొండ, సూర్యాపేట, హైదరాబాద్ తాగునీరు నాగార్జున సాగర్‌పై ఆధారపడి ఉంది. ఏపీ జలదోపిడీపై కేఆర్‌ఎంబీ, జలశక్తి మంత్రి కార్యాలయాల ముందు ధర్నాకు సిద్ధం, ఢిల్లీకి అఖిలపక్షం తీసుకెళ్లాలి. ఉమ్మడి ప్రాజెక్టులపై త్రిసభ్య కమిటీ సమావేశం కోసం డిమాండ్ చేయాలి. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు అన్యాయం చేస్తున్నాయి'అని హరీశ్‌రావు విమర్శించారు. వెంటనే సాగర్ కుడి కాల్వకు నీటి విడుదలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# పకడ్బందీ వ్యూహాలతో పనిచేయాలి

పర్యవేక్షించాలని పార్టీ నేతలను ఆదేశించారు. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. ఈ ఎన్నిక చాలా కీలకమైనదని, ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టేలా కృషి చేయాలని కోరారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖలతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల పరిధిలోని 42 అసెంబ్లీ నియోజక వర్గాల బాధ్యులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇన్‌చార్జీలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# విద్య.. కేంద్ర గుత్తాధిపత్యం కాదు

ఫుడ్ ఆర్డర్ చేయలేరు అన్నట్లుగా ఉన్నాయి. వర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూర్చాలి. కీలకమైన వైస్%-%చాన్స్‌లర్ల నియామకం, ప్రవేశాలపై అధికారం మాత్రం కేంద్రానికి ఇవ్వాలని ముసాయిదాలో ఉంది. వైస్ చాన్స్‌లర్ల నియామకానికి సెర్చ్ కమిటీల్లో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగించడం, వైస్ చాన్స్‌లర్ల అర్హతలు మార్చడం ఆందోళనకరం. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రాలు భవనాలు ప్రారంభించే రిబ్బన్ కటింగ్ అధికారానికి మాత్రమే పరిమితమవుతాయి' అని పేర్కొన్నారు. రాష్ట్రాలకు విద్యపై స్వయంప్రతిపత్తి ఉండాలి: స్వయం ప్రతిపత్తి లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రమూ అందించలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఈ అంశంపై రాష్ట్రాల ఉమ్మడి విజ్ఞప్తిని కేంద్రం తప్పక పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సహకారమంటే బలవంతంగా రుద్దడం కాదని చురకలంటించారు. రాష్ట్రాలు ఐక్యంగా గళం విప్పితే ఆ ప్రతిధ్వని ఎంత దూరమైనా చేరుతుందని అన్నారు. తెలంగాణలో విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భట్టి వివరించారు. సరైన మార్గాన్ని ఎంచుకునే హక్కు రాష్ట్రాలకు ఉందని, సరైన నిర్ణయం తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ అంశంపై తదుపరి సమావేశాన్ని తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేరళ సీఎం పినరయి విజయన్, ఆ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆర్. బిందు, కర్ణాటక మంత్రి ఎం.సీ. సుధాకర్ అవారే, తమిళనాడు నుంచి తిరు గోవి చేజియాన్, పంజాబ్ నుంచి సర్దార్ హరోజ్ సింగ్ తోపాటు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు.

# ఆధారాల్లేకుండానే కేసులు నమోదు

## ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించిన కేటీఆర్

హైదరాబాద్: ఎలాంటి సాక్ష్యాలు, ఆధారాల్లేకుండా తనపై ముషీరాబా ద్, బంజారాహిల్స్ పోలీసులు కేసులు నమోదు చేశారని, వాటిని కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. 2023, నవంబర్ 27న ఎన్నికల ప్రచార ర్యాలీలో భాగంగా బాణాసంచా కాల్చి ప్రజలకు ఇబ్బంది కలిగించారంటూ అప్పటి ముషీరాబాద్ ఏఎస్ఐ ఆర్.ప్రేమ్‌కుమార్ ఫిర్యాదు చేశారన్నారు. అయితే, ర్యాలీకి ముందస్తు అనుమతి తీసుకున్నామని, బాణాసంచాతో ఇబ్బందులు పడినట్లు ఎవరూ ఫిర్యాదు చేయ లేదని చెప్పారు. ఫిర్యాదుదారులు.. సాక్షులు ఇద్దరూ పోలీసులేనన్నారు. సరైన దర్యాప్తు చేయకుండానే పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారని.. కేసులను కొట్టేయాలని కోరారు. పిటిషన్ దాఖలు చేసిన వారిలో కేటీఆర్‌తో పాటు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కూడా ఉన్నారు. అలాగే, కాంట్రాక్టర్లు, బిల్డర్ల నుంచి వసూలు చేసిన రూ.2,500 కోట్లను సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి పంపారంటూ 2024, మార్చి 27న కేటీఆర్ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన బి.శ్రీనివాసరావు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును కొట్టేయాలని కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఒకట్రెండు రోజుల్లో జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టనున్నారు.



# ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా?

## గ్రామాలు, మండలాలు జిల్లాల వారీగా చర్చిద్దామా?

## సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్

## ప్రభుత్వంపై ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని వెల్లడి

హైదరాబాద్: తెలంగాణలోని గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా కేంద్ర ప్రభుత్వం ఏమి చేసిందో, రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేసిందో చర్చకు సిద్ధమా అని సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో? ఎవరు అన్యాయం చేశారో బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. 2025%-%26 కేంద్ర బడ్జెట్‌లో పన్నులు, పథకాల రూపంలో తెలంగాణకు రూ.1.08 లక్షల కోట్లు కేటాయించినట్టు చెప్పారు. కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రానికి చేసిన కేటాయింపులపై సంజయ్ గురువారం ఓ హోటల్లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం ఉండబోదని చెబుతున్నారు కదా దానికి ఆధారాలున్నాయా అన్న ప్రశ్నకు సంజయ్ సమాధానమిస్తూ.. 'కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎప్పుడైనా ఏమైనా జరగొచ్చు. టాప్%-%5 మంత్రులు తప్ప రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై పలువురు ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారు. 6 గ్యారంటీలు అమలు చేయడం లేదు కాబట్టి తాము ప్రజల్లో తిరగలేకపోతున్నామంటూ రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారు. మేము మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం అయిదేళ్లు ఉండాలని కోరుకుంటున్నాం'అని చెప్పారు. మళ్లీ తాము అధికారంలోకి వస్తామని కేసీఆర్ చెబుతున్నారు కదా దానిపై ఏమంటారన్న ప్రశ్నకు... 'బీఆర్ఎస్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థులే కరువయ్యారు... ఇక ఆ పార్టీ యాడుంది? బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ చీకటి మిత్రులు. బీఆర్ఎస్ నేతలు ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్‌తో రాజీ కుదుర్చుకున్నది నిజం కాదా? మాపై కేసులు పెట్టొద్దు... కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అడ్డుకుందామని కేసీఆర్ ప్రతిపాదించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేందుకే అభ్యర్థులను నిలబెట్టకుండా కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారు'అని సంజయ్ బదులిచ్చారు. భూపాలపల్లి రాజలింగమూర్తి హత్యపై విచారణ జరిపి నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

### కులగణన తప్పులతడక

'కులగణన తప్పులతడక... జనాభా లెక్కలే తప్పు. రాష్ట్రంలో 3.95 కోట్ల ఆధార్ కార్డులుంటే... జనాభా 3.7 కోట్లు ఎట్లా ఉంటుంది? నిజానికి 4.30 కోట్ల జనాభా ఉంటే 60 లక్షల ప్రజలు ఏమైపోయారు?'అని సంజయ్ చెప్పారు. 'బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందనడం పచ్చి అబద్ధం. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది'అని మండిపడ్డారు. దేశ బడ్జెట్‌లో ఒక రాష్ట్రం పేరును ప్రస్తావించనంత మాత్రాన ఆ రాష్ట్రానికి నిధులివ్వలేదనడం సరికాదన్నారు. కృష్ణా జలాల వాటా లో తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్, బీఆర్ ఎస్‌లేనని, ఈ విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిన మొదటి ద్రోహి కేసీఆర్ అని విమర్శించారు.



## విద్యుత్ ఆపరేటర్లు ముందస్తు అరెస్ట్

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఫిబ్రవరి 20 మెదక్ జిల్లా:

శంకరంపేట మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మండలంలోని గవ్వలపల్లిలో విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ నాయకులు రమేష్ తో పాటు మండలంలోని ఆపరేటర్లను విద్యుత్ సౌదా ముట్టడికి వెళ్లకుండా అడ్డుకోడానికి వారు ఖండించారు.



### నిరుపేద ప్రజల ఆరోగ్యాలను కాపాడడమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

జనసముద్రం.ప్రతినిధి పి శ్రీనివాస్:

వెల్జాల్ గ్రామనికి చెందిన అయిల్ రవీందర్ గౌడ్ అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది తద నంతరం హాస్పిటల్ బిల్స్ స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి . ఇవ్వడం జరిగింది వారి సహకారంతో మంజూరైన సిఎంఆర్ఎఫ్. చెక్ గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. మండల నాయకులు స్థానిక నాయకులతో కలిసి రవీందర్ గౌడ్ కు 26500 రూపాయల చెక్కు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ ముదిరాజ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీ వెంకట్ రెడ్డి, ఏం మంజయ్య గుప్తా, మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ, మాజీ ఉపసర్పంచ్లు బి. నర్సింలు, ఎం.ఏ.అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, కాంగ్రెస్ నాయకులు పి అశోక్ బాబు, డి యాదయ్య, టీ నరసింహ, సి.లింగం యాదవ్, చింతకాయల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు



## పుట్టినరోజునా రక్తదానం

## చేసి మానవత్వాన్ని చాటిన పోలీస్ అన్న

జన సముద్రం చిన్న శంకరంపేట మండలం ఫిబ్రవరి 20 మెదక్ జిల్లా:

చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తాండకు చెందిన ఓ సోదరికి రక్తం ఉంటేనే ఆపరేషన్ చేస్తాము అని చెప్పడం తొ సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ ను సంప్రదించడంతో శివ రక్త సంబంధిత విషయాన్నీ ఫౌండేషన్ గ్రూప్ లొ షేర్ చేయడం తొ మెసేజ్ చూసి రామాయంపేట పోలీస్ స్టేషన్ కు చెందిన యన్. శ్రీనివాస్ నాయక్ స్పందించి ఈ రోజు నా పుట్టినరోజు సందర్భంగా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం నన్ను కల్పించండి అని నిస్వార్ధముగా ముందుకు వచ్చి రక్తాన్ని అందించారు. శ్రీనివాస్ నాయక్ గారిని సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డి శివ, రామాయంపేట పోలీస్ బృందం మరియు ఆపరేషన్ జరగబోతున్న సోదరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



### పోలీస్ కానిస్టేబుల్ కుమార్ పదవి విరమణ మహోత్సవం

### దంపతులను సన్మానించిన తంగళ్ళపల్లి రవికుమార్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిబోనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్. దంతూరి కుమారస్వామి.పదవి విరమణ సన్మాన మహోత్సవంలో. సోమ రాధా కిషన్ ఫంక్షన్ హాల్ లో. ఉమ్మడి నల్గొండ జిల్లా. జిల్లా పరిషత్ ప్రణాళిక బోర్డు మెంబర్.. డిపిసిసి డెలికేట్. రవికుమార్ పెద్దలు. రిటైర్డ్ ఎస్ఐ. భువనగిరి గద్దర్ పోచన్న సయ్యద్ ముల్తానీషా .ముత్తు మహమ్మద్ అక్బర్ ఘనంగా సన్మానించడం జరిగింది.

# కృషి ఐటిఐ లో మెగా జాబ్ మేళా

### నిరుద్యోగులకు సద్వినియోగం చేసుకోగలరు..







జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ఎనిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ మరియు కృషి ఐటిఐ పారామెడికల్ ఇనిస్టిట్యూట్ భువనగిరి వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా తేది 22-02-2025 శనివారం రోజు నిర్వహించబడుతున్నది. అని కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ చెప్పారు. ఇందులో 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయసు వరకు ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడును అని అన్నారు. నిర్మాణ సంస్థ ఆర్గనైజర్ సంపత్ మాట్లాడుతూ విద్యార్హతలు టెన్త్ లేదా ఇంటర్ లేదా డిగ్రీ లేదా పీజీ మరియు బిటెక్ మరియు ఐటిఐ విద్యార్థులు అర్హులు కావున ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలరని ఆశిస్తున్నాము అని అన్నారు. తీసుకురావలసిన ధ్రువపత్రాలు (జిరాక్స్) ఎస్ఎస్సి మెమో ఇంటర్ మెమో బిటెక్ మెమో పిజి మెమో ఐటిఐ మెమో రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు ఆధార్ కార్డ్ రెజ్యూమ్ తీసుకు రాగలరు ఇందులో ఫార్మా బ్యాంకింగ్ బిపిఓ ఆటోమొబైల్స్ ఎలక్ట్రానిక్ సంబంధించిన సంస్థలు పాల్గొంటున్నాయి. సంప్రదించాల్సిన నెంబర్లు కృషి ఐటిఐ పారామెడికల్ ఇనిస్టిట్యూట్



కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ సెల్ 9246969401, ప్లేస్మెంట్ ఆఫీసర్లు రమేష్ 9948556767, యాకుబ్ బాబా 8247825208, శ్రావణ్ రెడ్డి 9948607537 కాల్ చేసి మీ యొక్క సందేహాలను నివృత్తి చేసుకొనగలరు.

# రాజాపేట మండల్ హెడ్ కోటర్లు పత్రిక సమావేశం

### టిఆర్ఎస్ పార్టీ పూర్వ వైభవం తెస్తానన్న బిక్షమయ్యగౌడ్..

### బిఆర్ఎస్ పార్టీ తో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు పెద్ద ఎత్తున చేస్తా..



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి రాజపేట మండల్ హెడ్ క్వార్టర్ లొ పత్రికా సమావేశంలో పాల్గొన్న బూడిద బిక్షమయ్యగౌడ్ మాజీ ఎమ్మెల్యే మరియు మండల నాయకులు పాల్గొన్నారు సమావేశంలో కామెంట్స్ గా నిన్న కేసీఆర్ గారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశం



లో వారు తెలంగాణకు ఇప్పుడున్న ప్రభుత్వంలో అన్ని విధాల వెనకబడ్డది అభివృద్ధి విషయంలో కానీ ఏ విధంగా చూసినా గత టిఆర్ఎస్ గవర్నమెంట్ ప్రభుత్వమే పనిచేసింది అని చెప్పుకొచ్చారు ఇకనుండి పార్టీ పునర్ వైభవానికి సాయి శక్తుల పార్టీ కార్యకర్తలు యువకులు పనిచేయాలని వారు సూచించారు మరియు యువతకు మహిళలకు పెద్దపీట బిఆర్ఎస్ లో అవకాశముంటుందని కెసిఆర్ చెప్పారు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు పెద్ద ఎత్తున జరపాలని వారు అందరికీ దిశ నిర్దేశం చేయడం జరిగింది రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి వచ్చినప్పటి నుంచి బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుంది కెసిఆర్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు మరియు కులవృత్తులకు తగిన ప్రోత్సాహం లభించేది బలహీనవర్గాలను బలహీనపరిస్తే ప్రభుత్వాలు కూలడం ఖాయం

# సేవాదత్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ జన్మదినంగా

# బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించిన సేవాదళ్ నాయకులు

### పార్టీ కోసం పనిచేసే మిద్దెల జితేందర్ కు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి


### కాంగ్రెస్ పార్టీకి సైనికులు లాగా కష్టపడ్డ వారికి పదవులు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన శుభాకాంక్షలు రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ తెలియజేసిన.రాష్ట్ర సేవాదళ్ ఆఫీస్ లో కర్మన్ఘాట్ ఎల్బీనగర్ హైదరాబాద్ జన్మదిన ఘనంగా శాలువాతో పూలబోకి ఘనంగా సన్మానించిన రాష్ట్ర జిల్లా మండల్ టౌన్ స్థాయి నాయకుడు పాల్గొని ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు యాదాద్రి భువనగిరి జిల్లా మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులు పాల్గొన్నారు రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడిన నుండి అధికారంలో రావటానికి అన్ని జిల్లాలలో సేవల నాయకులు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రావటానికి సేవాదళ్ రాష్ట్ర నలుమూలల నుంచి కష్టపడి పనిచేసి ప్రభుత్వం తెచ్చుకున్న అందుకు మన రాష్ట్ర అధ్యక్షులు మిద్దెలజితేందర్ గారికి శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను రాష్ట్రంలో మా రాష్ట్ర అధ్యక్షుడికి కార్పొరేషన్ లేక ఎమ్మెల్సీ ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ తరుపున కోరుచున్నాము ఈ కార్యక్రమంలో గూడూరు నరసింహ రాష్ట్ర కార్యదర్శి సుబ్బురు శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్



యాదాద్రి జిల్లా మహిళా అధ్యక్షురాలు చప్పుడు శిరీష సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మాణిక్యం మహిళా అధ్యక్షురాలు శకుంతల రెడ్డి నల్గొండ జిల్లా అధ్యక్షులు సాగర్ రెడ్డి మహిళా నాయకురాలు ప్రమీల జనరల్ సెక్రటరీ ఎండి వాజిత్ రాజేష్ ఆలేరు అసెంబ్లీ రాజశేఖర్ జల్తా రాజు యాదగిరిగుట్ట ప్రెసిడెంట్ రాజేష్ బోనగిరి టౌన్ నాయక్ రాజేష్ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ భూమిని కాపాడి

### చిన్నముప్పారం గ్రామ స్మశాన వాటికకు కేటాయించాలని

### అదనపు కలెక్టర్ కు వినతిపత్రం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 20

మహబూబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామం సంబంధించిన ప్రభుత్వ భూమి కొంతమంది కబ్జా చేయాలని చూస్తున్న వారిపై చర్య తీసుకొని తక్షణమే ఆ భూమిని ప్రభుత్వం స్వాధీన పరుచుకొని గ్రామ స్మశాన వాటికకు కేటాయించాలని చిన్న ముప్పారం గ్రామ ప్రజలు అదనపు కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం కోసం గ్రామ స్థిరాస్తి అయినటువంటి గ్రామానికి కూతపేట దూరంలో ఉండబడిన చిన్నముప్పారం శివారు రాజుల కొత్తపల్లి వైపు ఉండబడినా ధోనమండ అనే ప్రదేశం కుడి వైపు 50 మీటర్ల దూరం లో ఉండబడిన ప్రభుత్వ భూమిని ప్రభుత్వ హద్దులు ఏర్పాటు చేసి గ్రామానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం చర్య తీసుకొని గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ భూమిని స్మశాన వాటిక కట్టించి ఇవ్వాలని గ్రామ ప్రజలకు యాదవ బజారు వారు కోరడం జరుగుతుంది. ఇట్టి భూమిలో గతంలో కొంతమంది వలసవాదులు ఇట్టి భూమిపై గుడిసెలు వేసుకొని కొంతకాలం ఉండి గుడిసెలను తీసేసి వేరే వెళ్లిపోయినారు. మళ్లీ ఆ భూమి మాదే అంటూ ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిని అదుపులో తీసుకొని ఆ భూమిని గ్రామ స్మశాన వాటికకు కేటాయించాలని గ్రామ ప్రజలు కోరడం జరుగుతుంది



### స్వర్ణ గిరిలో శ్రీమన్నారాయణ స్వామి ఘనంగా బ్రహ్మోత్సవ వేడుకలు

### అంగరంగ వైభవంగా వేద పండితులతో పీఠాధిపతులతో ప్రత్యేక పూజలు

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్వర్ణగిరి బ్రహ్మోత్సవాలు ఉదయం యాగశాల ప్రవేశం జరిగింది. తదుపరి అగ్ని మథనం, అగ్ని ప్రజ్వలన కార్యక్రమాలు జరిగాయి. యాగశాలలో మూర్తి కుంభ మండల అగ్ని స్థాపనాది పాంచరాత్ర ఆగమోక్త పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.దివ్యదేశ బహుమానం సమర్పణలో భాగంగా మొదటిరోజు నేడు మొట్టమొదటి దివ్యదేశం తమిళనాడు లోని శ్రీ రంగం దివ్య దేశం నుండి ఆలయ ప్రథమ ఆచార్య పురుషులు శ్రీ పరశర లక్ష్మి నృసింహ భట్టర్ స్వామి వారు శ్రీ రంగనాథ స్వామి వారి శేష వస్త్రం, మాల, అభయహస్తం తీసుకొని వచ్చి స్వర్ణగిరి దేవస్థానమ్ వ్యవస్థపాక ధర్మకర్త శ్రీ మానేపల్లి రామారావు దంపతులకు మానేపల్లి మురళీకృష్ణ దంపతులకు అందచేశారు.పై కార్యక్రమం లో శ్రీ శ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానూజ జీయర్ స్వామి వారు వేంచేసి తమ మంగళశాసనములు అందించారు.సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించుటకు ఆలయ ధర్మకర్తలు శ్రీ మానేపల్లి రామారావు , మానేపల్లి మురళీకృష్ణ గారి చేతులమీదుగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి సమక్షంలో గరుడ పటమును శాస్త్రోక్తంగా ధ్వజ స్థంభం వద్ద ఎగురవేశారు. అనంతరం సంతానం లేని దంపతులకు గరుడ ప్రసాదాన్ని అందించారు.అనంతరం శ్రీ స్వామి వారిని సూర్యప్రభ వాహనంలో కొలువుదీర్చి మేళ తాళాలు మంగళ వాద్యాల నడుమ ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగించారు..



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి. 20)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గుర్రాలదండి గ్రామానికి చెందిన బానోతు కిషన్ నాయక్ కుమార్తె వివాహానికి హజరై నూతన వదూవరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,ధీరావత్ సతీష్ నాయక్,మూడవత్ రాజేందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ శ్రీధర్ ను పరామర్శించిన ఆర్థిక సాయం.రాష్ట్ర నాయకులు ఎల్లముల సంజీవరెడ్డి

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి -లికాటేపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచాన భారినపడ్డ కోడితల శ్రీధర్ ను పరామర్శించి తన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని 5000/-రూ,, ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి .ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడమటి రాంరెడ్డి,మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల బాబు,మహేష్,రాజు,గంధమల్ల నరసింహులు, శ్రీను,శివరాత్రి మత్యగిరి తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి నృత్య పోటీలలో గాదెరుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ విద్యార్థి ప్రతిభ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 20

మహబూబాబాద్ జిల్లాలో హైదరాబాదులోని రవీంద్ర భారతి లో జరిగిన తాండవ కృష్ణ నృత్య అకాడమీ స్టేట్ లెవెల్ పోటీలో స్థానిక మానుకోట పట్టణానికి చెందిన గాదరుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ నాలుగో తరగతి చదువుతున్న బానోత్ డాలి ఆరాధ్య ద్వితీయ స్థానాన్ని పొందింది ఈ సందర్భంగా డాలి ఆరాధ్యనం పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు సత్కరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్స్ రీనా గోపికృష్ణ రజిత మాధవ్ మరియు కమ్మగాని కృష్ణమూర్తి మాట్లాడుతూ చదువు తోపాటు విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతి పని చాటాలన్నారు చిన్నారి డాలి ఆరాధ్యనం అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



## కేంద్రీయ విద్యాలయాలకు సర్వీస్ ఇరువైపు సర్వీస్ రోడ్డు వేయాలని కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారికి వినతి పత్రం..

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి -

కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారికి వినతి పి ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయానికి ఇరువైపుల సర్వీస్ రోడ్ ఏర్పాటుకు చేయాలని ! పిన్నింటి స్టాన్లీ చైర్మన్ పి ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ పేరెంట్స్ కమిటీ, భువనగిరి సుమారు 1000 మంది విద్యార్థులు గల పి ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయానికి నిత్యం విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు బైపాస్ హైవే మీద ప్రయాణాలు కొనసాగించుటవలన అత్యంతరద్దీ వాహనాల అతివేగం వలన హైవే మీద ప్రమాదాలకు గురిఅయ్యేఅవకాశాలు మెండుగా ఉన్నాయి ,ఇటీవల స్కూల్ ముందు లారి బోల్తాపడి విద్యార్థులు తృటిలో ప్రాణాపాయాన్ని తప్పించుకున్నారు అత్యంత ప్రమాదకరమైన బైపాస్ హైవే మీద విద్యార్థుల తల్లులు ప్రతిరోజు నాలుగు సైకిల్ స్కూటీలమీద స్కూల్ కు రావడాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రమాదాల నివారణలో భాగంగా స్కూలుకు ఇరువైపుల సర్వీస్ రోడ్ ఏర్పాటు కు చర్యలు తీసుకోవలని కోరుకుంటున్నాం.

# డ్రగ్స్ పై అవగాహన సదస్సు.

## విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 20 ఫిబ్రవరితేదీ: 20/02/2025 బుధవారం రోజున ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జమ్మికుంట జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. జమ్మికుంట బాలికల మరియు కోరపల్లి ప్రభుత్వ పాఠశాల అధ్యాపకుల బృందంచే జమ్మికుంట పట్టణ సి.ఐ. వరగంటి రవి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని, మన చుట్టూ జరుగుతున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు మంచి అవగాహన కల్పించి యువత డ్రగ్స్ మరియు గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అలాంటి కార్యక్రమాలపై యువత ఎల్లప్పుడూ ముందుండి మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఒకప్పుడు పట్టణాల్లో, నగరాల్లో మాదకద్రవ్యాలు డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు అలవాటయ్యే యువత నేడు చాప కింద నీరు లాగా డ్రగ్స్, గంజాయి లాంటి పదార్థాలు నేడు పల్లెల్లోకి చేరుకున్నాయని ముఖ్యంగా జమ్మికుంటలో రైల్వే స్టేషన్ ఉండడం వలన ఉత్తరాది రాష్ట్రాల నుండి జమ్మికుంటకు గంజాయి మాదకద్రవ్యాలను సులువుగా రవాణా చేసుకొని నేడు విద్యార్థులకు యువతకు చెడు వ్యసనాలకు అలవాటు చేస్తున్నారని ముఖ్యంగా ఇలాంటి కేసులు ఎన్నో మా దృష్టికి వచ్చాయని గంజాయి అలవాటు పడిన వ్యక్తి ఎంతటి నేరానికైనా వెనుకాడడని ఆ మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు గురై మరణం జరుగుతుందని కాబట్టి యువకులు, విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని ఎం.హేమలత, బాలికల పాఠశాల హెచ్.ఎం. సుధాకర్ తో పాటు బాలుర పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలి

## మాదక ద్రవ్యాల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ఫిబ్రవరి.20మహబూబాబాద్జిజిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి లోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మచారీ లతో కలిసి సంబంధింత అధికారులతో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ (ఎన్కార్డ్)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు పోలీసశాఖ కృషి చేస్తోందని, వాటికి ఇతర శాఖలన్నీ సహకారం అందించాలన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టే దిశగా దృష్టి సారించాలని, గంజాయి ఒక సామాజిక దురాచారంగా తయారైందన్నారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని అన్నారు. సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు, వీటిపై అవగాహనా కల్పించేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని, పాఠశాల విద్యార్థులకు ప్రార్థన సమయాలలో పలు సందేశాలతో అవగాహన కల్పించాలని, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతీ పట్టణ మండల, గ్రామ స్థాయిలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం కలిసి మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి గంజాయి వివిధ మార్గాల ద్వారా రవాణాలో ఉందని, వాటిపై పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు నిఘా పెట్టి నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ఇతర శాఖలనుండి కూడా సహకారం అందించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా మరియు ఉత్పత్తి చేయడం చట్టవ్యతిరేకమైన చర్య అని, జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఈ మాదకద్రవ్యాల సరఫరా ఎక్కువగా ఉన్నదని అటువంటి ప్రాంతాల్లో పోలీసు శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని, ఇట్టి చర్యలకు పాల్పడిన వారు కఠినంగా శిక్షించ బడుతారని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా యువతీ, యువకులు ఈ మాదకద్రవ్యాల బానిసై తమ ఉన్నత భవిష్యత్తును నాశనం చేసుకోరాదని కోరారు. అదే విధంగా గంజాయికి బానిసైన వారి కోసం మెడికల్ విభాగం ఆధ్వర్యంలో డీఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వినయోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతీ పాఠశాలలో,కాలేజీల్లో మాదక ద్రవ్యాలపై యువతకు అవగాహన పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవో లు కృష్ణవేణి, గణేష్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు డీఎంహెచ్వో డాక్టర్ మురళీధర్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, జిల్లా టి.బి. కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకట్రాములు, ట్రైబల్ వేల్ఫేర్ డి.డి దేశీరాం, డి.ఐ.ఈ.ఓ మాదార్ ,బి.సి డెవేలప్మెంట్ అధికారి నరసింహస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ లీల, విద్యశాఖ అధికారి శ్రీరాములు సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శాఖ నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలి

**అర్హత లేని వ్యక్తులతో ల్యాబ్ మరియు మెడికల్ షాపులు నడిపిస్తున్న ఆస్పత్రులను సీజ్ చేయాలి**

**రికార్డులు మెయింటెన్ చేయని ఆయుష్ హాస్పిటల్ ను సీజ్ చేయాలి**

**లోకల్ బాడీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టూప్పో ను కోరిన**

**బోడ రమేష్ నాయక్**

**ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 20

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లోకల్ బాడీ కలెక్టర్ లెనిన్ ని కలిసి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆరోగ్యశాఖ నియమా నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆస్పత్రుల పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించిన తర్వాత ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా ఈ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి గిరిజన ప్రజల యొక్క అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఆరోగ్యశాఖ నియమ నిబంధనలు పాటించకుండా టెస్టుల పేరుతో, సర్జరీల పేరుతో లక్షల రూపాయలలో అధిక డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారు. అయినా కూడా ప్రజలు జీవితం పై ఆశ తోటి తమకున్న ఆస్తులను అమ్ముకుని ఆసుపత్రి యాజమాన్యం వారు అడిగినంత డబ్బులు చెల్లిస్తున్నారు. అయినా కూడా వాటికి సంబంధించిన రికార్డులను మెయింటైన్ చేయడం లేదు. ప్రైవేట్ ఆస్పత్రులలో ధరల పట్టికలు ఉండవు, సరియైన మిషనరీలు ఉండవు, సరియైన మౌలిక సదుపాయాలు ఉండవు, పార్కింగ్ ఉండదు. అనుభవం లేని వారితో ల్యాబ్ లను నడిపిస్తున్నారు. అర్హత లేని వారితోటి మెడికల్ షాపులను నిర్వహిస్తున్నారు. ఇటువంటి ఎన్నో సమస్యలు ఉన్నా కూడా స్థానికంగా జిల్లా కేంద్రంలో ఉండే జిల్లా ఆరోగ్య శాఖ జిల్లా అధికారి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రంలోని ఆయుష్ ఆసుపత్రి (బంధం చెరువు) లో ఆస్పత్రి ఏర్పాటు చేసినప్పటినుండి ఇప్పటివరకు రికార్డులను మెయింటెన్ చేయడం లేదు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అప్లై చేసుకుంటే ఇప్పటివరకు ఆ హాస్పిటల్ నుండి అప్రూవల్ చేయడం లేదు. అమాయక గిరిజనులను గత ఆరు నెలల నుండి ఆసుపత్రి చుట్టూ తిప్పించుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ కారణంగా సంబంధిత వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఆలస్యం అవుతుంది. ఇటువంటి ఆస్పత్రులపై పర్యవేక్షణ చేసి ఆరోగ్యశాఖ నియమా నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పిటల్స్ లపై చర్యలు తీసుకుని రికార్డులు మెయింటైన్ చేయను ఆయుష్ హాస్పిటల్ ను సీజ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశించారు

జనసముద్రం న్యూస్ జన్నారం మండలంఫిబ్రవరి 20 గురువారం రోజునమంచిర్యాల జిల్లా జన్నారం మండలం లో నిర్వహించిన సభలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం అందరి బాధ్యత అని మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు.గురువారం జన్నారం పట్టణం శివారులోని పైడిపల్లి గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు నడుపుతున్న ఆయన ఎంతో మంది పేద విద్యార్థులను ఒక స్థానంలో ఉంచిన అతన్ని గెలిపించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కష్టపడితే మీ గెలుపుగా నేను ఎమ్మెల్సీ పదవిలో ఉంటానని ఆయన మాటల్లో తెలియచేశారు. ఈ గెలుపు సాధ్యం కాకపోతే రాబోయే రోజుల్లో జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ పదవులు మనకు దక్కాయని వారు ఈ కార్యక్రమంలో వెల్లడించారు ఈ యొక్క కార్యక్రమంలో జన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజాఫరాలికాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాముక కరుణాకర్ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి,జన్నారం మండల తాజా మాజీ ఎంపీటీసీ రియాజుద్దీన్,,ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు సోహెల్,మహిళ నాయకులు లక్ష్మి,లావణ్య, పంకజం జన్నారం మండలం చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,యూత్ సభ్యులు ఎన్ఎస్ యూ ఐ నాయకులు జన్నారం మండల పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు



## ప్రవేట్ లెక్చరర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తం

## - ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 20

మహబూబాబాద్ జిల్లా నిజామాబాద్ జిల్లా ఆర్మూరు మండలం హెూటల్ పివిఆర్ లో ప్రైవేట్ లెక్చరర్ తో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసిన మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్..రేపు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అంతేకాకుండా ప్రైవేట్ లెక్చరర్స్ సమస్యలను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పరిష్కరిస్తుందని గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల కాస్త ఆలస్యమైంది. ప్రైవేట్ లెక్చరర్ సమస్యను కూడా వీలైనంత త్వరలో తీరుస్తామని ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ సమయంలో 55000 ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిది కావున ప్రతి ఒక్కరూ సమయంతో తమ బాధ్యతగా ప్రజా ప్రభుత్వం లో భాగంగా ప్రైవేట్ లెక్చరర్స్ కూడా కృషి చేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించలని ఈ సందర్భంగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో మహబూబాద్ ఎమ్మెల్యే వెంట నిజామాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ కుమార్, వెంకటరామిరెడ్డి, మాది చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ , ఆర్మూర్ టౌన్ ఆల్ ఫోర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ భాస్కర్, ఇంచార్జ్ హరీష్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, ప్రవేట్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

# కలెక్టర్ ని కలిసిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు

**కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని కేజీ టు పీజీ కళాశాల ఏర్పాటు చేయాలి**

**-ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.20) జనసముద్రం న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దూదిల్లా శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం రోజున మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ని కలిసిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ఉన్న గురుకులు కళాశాల యొక్క 26 ఎకరాల భూమిలో గత 15 సంవత్సరాలుగా కొంత మంది నాయకుల అండ దండలతో కొందరు వ్యక్తులు షెడ్లు ఏర్పాటు చేసుకొని దాదాపు 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారాని అట్టి భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని కేజీ టు పీజీ కళాశాల ఏర్పాటు కృషి చెసినచో ఘట్కేసర్ పట్టణ ప్రజలతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు.అదేవిధంగా రైల్వే వంతెన నిర్మాణంలో 14 మంది కోర్టుకు వెళ్లిన వారికీ కూడా తాగు న్యాయం చేయాలనీ,ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని నిర్మిస్తున్న రైల్వే వంతెన పనుల నిమిత్తం తోవ్విన గుంతల కారణంగా వాహనదారులుకు,తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వ్యాపారులకు కూడా సారి అయిన వ్యాపారం లేక,దుమ్ము ధూళి వలన వారికీ అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు అని అదేవిధంగా వాహనదారులకు రోడ్డు సరిగ్గా లేక ఆక్సిడెంట్లు అవడం జరుగుతుంది అని కావున ఇరువైపులా ఆర్టీసీ బస్సులు మరియు అన్ని వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని,ఇట్టి వంతెన నిర్మాణ పనులు ప్రారంభం అయ్యి 12 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ఇప్పటి వరకు వంతెన పనులు పూర్తి కాలేదని,కావున పూర్తి చేయాలని కోరుతూ,చేయాలనీ కోరగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వీలైనంత త్వరగా వాహనల రాకపోకలకు తాగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపోలా మల్లేష్,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజ్,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,కాంగ్రెస్ మెయినార్టీ ఫరూక్, నాయకులు శశిధర్,ఫాయుమ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీ సునీత రావు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బోయ గోవిందమ్మ అలియాస్ జ్యోతి నియమాపకం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీలో మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా నుంచి మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన బోయ గోవిందమ్మ అలియాస్ జ్యోతి గారికి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసినందుకు మరియు పనితీరును గుర్తించి మహిళల చైతన్యపరిచి .. రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో జాతీయ అధ్యక్షురాలు అలకలాంబ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు గారి పిలుపుమేరకు రాష్ట్రంలో జరుగుతున్న మహిళల సమస్యలపై టిఆర్ఎస్ టిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి అక్రమాలపై అనేక పోరాటాలు నిర్వహించినందుకు మహిళలను చైతన్యపరిచి అత్యధిక మెంబర్షిప్ నమోదు చేయించినందుకు పార్టీ కార్యక్రమాలపై చురుకుగా పాల్గొన్నందుకు ఈరోజు గాంధీభవన్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బోయ గోవిందమ్మ గారికి రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు గారి చేతుల మీదుగా నియమాబాక పత్రాన్ని అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా బోయ గోవిందమ్మ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి రాష్ట్రస్థాయిలో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మహిళా కార్యకర్తలకు నిరంతరం వెన్నంటుండిమా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలపరుస్తూ మా అధ్యక్షురాలు సునీత రావు గారి సహకారంతో మహిళలను ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుటకు తను వంతు కృషి చేస్తానని హామీ ఇస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను మహిళా విభాగం చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు.



## సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతిపత్రం

**- సేవాలాల్ ఆలయం బంజారాలకు ఇచ్చే గౌరవం: గుగులోత్ పంతు**

**- ఈ ఆధ్యాత్మిక కేంద్రం అన్ని వర్గాల వారి ఐక్యతకు ప్రతీక: బీపీ నాయక్**

**- ఈ ఆలయం పర్యాటక పుణ్యక్షేత్రం అవుతుంది: బానోతు కొండ**



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, గురువారం, ఫిబ్రవరి 20:- స్థానిక మండల కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి మండల కేంద్రంలో స్థలాన్ని కేటాయించాలని మండల రెవెన్యూ అధికారి అనిశెట్టి పున్నం చందర్ కు వినతి పత్రాన్ని సమర్పించిన బంజారా సమాజ్ ఐక్యవేదిక నాయకులు. బంజారా జేఏసీ నాయకులు పెద్దలు గుగులోత్ పంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, మాజీ వార్డు సభ్యులు బాదావత్ హుస్సేన్ చేతుల మీదుగా వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ ముందుగా తీర్మాన వినతి ప్రతిని చదివి వినిపించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ... శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం. ఆయన బంజారా సమాజానికి చేసిన సేవలు మరియు మార్గదర్శకత్వం బంజారాల జీవనోద్ధరణలో కీలకపాత్ర పోషించాయని, ఆయనను గౌరవించేందుకు మరియు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిపేందుకు బోనకల్ మండల కేంద్రంలో ఆలయ నిర్మాణం, బంజారా భవన్ నిర్మాణం చేపట్టాలని బంజారాల ఐక్య కమిటి తీర్మానం చేయడం జరిగిందని,ఈ నిర్మాణం కోసం బోనకల్ మండల కేంద్రంలో తగిన స్థలాన్ని ప్రభుత్వ భూమి నుండి వెంటనే కేటాయించవలసిందిగా వినమ్ర విజ్ఞప్తి చేశారు. ఆలయ నిర్మాణం ద్వారా బంజారా సమాజం సాంస్కృతిక పరిరక్షణకు, భవిష్యత్ తరాల ఐక్యతకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ ఆలయం పుణ్య క్షేత్రంగా నిలవడమే కాకుండా, ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలకు ఒక ఆధ్యాత్మిక కేంద్రమవుతుంది. ఇది బంజారా సమాజం మాత్రమే కాకుండా, మొత్తం సమాజానికి ఐక్యత, శాంతి, మరియు సమగ్రాభివృద్ధి యొక్క ప్రతీక అవుతుందని, కావున, మా ఈ వినతిని అత్యవసరంగా పరిగణించి భూమి కేటాయింపుకు మీ అనుమతి ఇచ్చి, తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ని కోరారు. ఈ అంశం పైన గ్రామ పెద్దలు, పలు పార్టీ నాయకులు, మేధావి వర్గాలతో సమాలోచనలు చేసి భూ కేటాయింపులు త్వరగా జరిగేందుకు కృషి చేస్తామని, అందరితో సమిష్టిగా సమన్వయం చేస్తూ ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ సమితి అధ్యక్షుడు గుగులోత్ కిషోర్, ఉపాధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్, బంజారా పెద్దలు బానోత్ శ్రీనివాసరావు, భూక్యా సైదా, గుగులోత్ శ్రీను, బాదావత్ గాంగు, గుగులోతు నరేష్, బాణోత్ శివలా, హుసేన్, లావూరి వెంకటేశ్వర్లు, బానోతు మురళి, గుగులోతు స్వామి, గుగులోత్ నగేష్, ధారావతు వెంకటేశ్వరరావు, జర్పులా శివకృష్ణ , నూనవత్ శ్రీను, తేజవత్ సక్రు తదితర నాయకులు సానుభూతిపరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 20 మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ చేతుల మీదుగా టీజేయు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ వారి క్యాలెండర్ మరియు డైరీని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. యొక్క కార్యక్రమంలో టీజేయు జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా గోవర్ధన్ యాదవ్, ఉపాధ్యక్షులు దొంతు నరసయ్య, సహాయ కార్యదర్శి మట్ల కిషోర్, కోశాధికారి చిలకమారి గురు ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పగడాల రామారావు, తేజావత్ రాఘవేంద్ర యొక్క కార్యక్రమాలు పాల్గొనడం జరిగింది.



## ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.20)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామానికి చెందిన జింక మనోజ్ తండ్రి జింక భాస్కర్ అనారోగ్యానికి గురికాగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఎల్ఓసి చెక్కు రూ.7,50,000/- ఏడు లక్షల యాభై వేల రూపాయలు వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జైనపల్లి మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దూడల మధు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కిర్త రామచందర్,సోం ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



## ఇంటర్న్ షిప్ నకు కేంద్ర ప్రభుత్వం దరఖాస్తుల ఆహ్వానం - ఎంపికైన వారికు నెలవారీ భత్యం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 20

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోఇంటర్న్ షిప్ పథకం కింద నెలవారీ భత్యాన్ని అందించడానికి అర్హులైన విద్యార్థుల నుండి కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ మేరకు కేంద్ర కార్పోరేట్ వ్యవహారాల మంత్రింత్వ శాఖ ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండో దశకు నోటిఫికేషన్ వెల్లడించింది. 21 నుండి 24 ఎల్ల లోపు వారు మార్చి 11 లోపు pminternship.mca.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.ఈ ఇంటర్న్ షిప్ కు ఎంపికైన విద్యార్థులకు ఏడాదిపాటు నెలకు రూ.5 వేల చొప్పున, ఒక్కసారి సాయం కింద రూ.6 వేలు అందజేస్తారు. 12 నెలల వ్యవదిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుందని, దరఖాస్తుదారుల కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదని ఎస్.ఎస్.సి ఇంటర్, ఐ.టి.ఐ పాలిటెక్నిక్ డిప్లమా, డిగ్రీ కలిగి ఉండి కుటంబ ఆదాయం రూ. 8 లక్షలలోపు ఉండాలని, యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇదో సువర్ణావకాశం అని పరిశ్రమల శాఖ డైరెక్టర్ మల్సూర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 1800 11 6090 టోల్ ఫ్రీ నెంబర్ లో లేదా pminternship. mca, gov.in ని సందర్శించాలని పేర్కొన్నారు.



## జీవితం జీవించడానికే,ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత-ప్రముఖసినీ మ్యూజిక్ డైరెక్టర్ బోలే

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 20

మహబూబాబాద్ పట్టణ పరిధిలో జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురై నప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ప్రముఖ సినీ మ్యూజిక్ డైరెక్టర్ బోలే పేర్కొన్నారు. గురువారం నాడు మానుకోటకు వచ్చిన ప్రముఖ సినీ సంగీత దర్శకుడు బోలె, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మహత్యల నివారణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోలే మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మందిని డా:అశోక్ కాపాడటం అభినందనీయమనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికి పండ్ల అశోక్, ఎన్.ఎస్.ఎస్. అధికారి కూతురు సత్యనారాయణ,సి.పి.ఎంరాష్ట్ర నాయకులు సాదుల శ్రీనివాస్, బీ.సీ. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రామరాజు , బి.జె.పి.రాష్ట్ర నాయకులు బాలు నాయక్, మునుకుంట్ల ఐలేశ్, ప్రభుత్వ కళాబృందం సభ్యులు భరత్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.






## నూతనదంపతులను ఆశీర్వాదంచిన ఎమ్మెల్యేకుంభం అనిల్ కుమార్ రెడ్డి

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

భువనగిరి పట్టణ%శీ% లో ని స్థానిక హుస్సేనా బాద్ కు చెందిన గొర్ల బాలకృష్ణ సోదరుడు గొర్ల ఆనంద్ వివాహ వేడుకలు పాల్గున్నారు ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో గొర్ల శోభ గొర్ల వీరస్వామి గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు. బాబు రావు కూర వెంకటేష్ మాజీ కౌన్సిలర్ వడిచెర్ల కృష్ణ యాదవ్, తుమ్మటి పండు బర్రె నరేష్ తాడూరి నర్సింహా బెండ శ్రీకాంత్ కూరగాయలు శ్రీను మజర్ తదితరులు పాల్గున్నారు.

## జన్నారం మండలంలలో ఉన్న అన్నిగ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆధార్ సెంటర్లు పనిచేయక నానా రకాలుగా ఇబ్బంది పడుతున్నారు



జనసముద్రం న్యూస్ జన్నారం మండలం ఫిబ్రవరి 20 గురువారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఆధార్ సెంటర్లు సరిగా పనిచేయక నాన రకాలుగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న అధికారులు అని గ్రామీణ ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు అయినప్పటికీ పిల్లలకు బర్త్ సర్టిఫికెట్స్ గవర్నమెంట్ అధికారులే మీసేవ ద్వారా అందించినప్పటికీ అవి చెల్లయ అని అంటూ ఆధార్ సెంటర్ అధికారులు మరో డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు కావాలంటున్నారు అది మరల ఎక్కడ తీయాలోనని జన్నారం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు చిన్నపిల్లలకు పాఠశాలలలో పిల్లలను అడ్మిషన్ చేయాలన్న వారికి ఇబ్బందికరంగా ఉందని ప్రజలు వాపుతున్నారు ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం దీనిని దృష్టిలో పెట్టుకొని జన్నారం మండలంలో సంబంధిత మరో ఆధార్ సెంటర్ ను వీలైనంత తొందరలో నియమించి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద ప్రజలకు మరియు చిన్నపిల్లలకు ఆధార్ కార్డులు అందేలా చూడాలని కోరారు చదువుకున్న వారికి డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్స్ ఉండి కూడా ఇన్ని ఇబ్బందులు తలపడితే మారుమూల గ్రామాలలో నుండి వచ్చే ట్రైబల్స్కు ఇంకా ఎన్ని ఇబ్బందులు ఉంటాయో అని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఆధార్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలని కోరారు



## వివాహ వేడుకల్లో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్సీ శెరి సుభాష్ రెడ్డి

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఫిబ్రవరి 20 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట పట్టణంలోని శ్రీనివాస ఫంక్షనలో మాందాపూర్ గ్రామానికి చెందిన భీమరి కరుణాకర్ పూజ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, యాదగిరి,సుభాష్, గణేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం, ఫిబ్రవరి 20: జనసముద్రం న్యూస్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రామాపురం మండలం, రామాపురం టౌన్ లో సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉన్నాయని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.రాబోయే రోజులలో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దరమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి పూర్తి సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు రామాపురం మండల ప్రజలు పూల బొకే లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.




## నా పాసపోర్ట్ పోయింది

రాయచోటి ఫిబ్రవరి,20 జనసముద్రం ఈ నెల 10వ తేదీ రాయచోటి బస్టాండ్ నుంచి రాజంపేట బస్సు లొ షికారి పాలెం పోతున్నప్పుడు నా బ్యాగు పొఇంది అందులోనా పాస్పోర్ట్ పోయింది .నా పేరు పొమ్మర్ రవి కుమార్ నాయక్ %ం/శీ% రాజన్న నాయక్ నా పాస్పోర్ట్ నంబర్ %జూ%9697080 ఎవరికైనా దొరికి ఉంటే ఎక్కడైనా పడి ఉంటే దయచేసి రాయచోటి బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఎవరైనా లేదా రాజంపేట రూట్ బస్సులో బస్టాండ్ ఆవరణలో ఆ బస్సులో డ్రైవర్ కండక్టర్లకు తెలిసి ఉంటే దయచేసి ఈ ఫోన్ నెంబర్ కి తెలియజేయండి 7842151473

## వెల్దుర్తి మండల పరిధిలో ముగ్గురు పశువుల దొంగల అరెస్టు : వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో గురజాల డిఎస్పి జగదీష్





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 20, వెల్దుర్తి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి డిఎస్పీ జగదీష్ మాట్లాడుతూ, మండల పరిధిలోని కొత్త పుల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన మక్కెన శంకర్ అను రైతు గ్రామ శివారులలో ఉన్న తన ఎద్దులు కనిపించకపోవడంతో వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు స్టేషన్ ఎస్ఐ సమంధర్ వలి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారని, అందులో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా అక్రమంగా పశువులను తరలిస్తున్న కండ్లగుంట గ్రామానికి చెందిన సూదిని బోయిన,ఏసుబాబు, గోసలం శ్రీకాంత్, కొత్త పుల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఐన బోయిన శ్రీకాంత్ అను వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. సదరు ముద్దాయిలని విచారించి, వారు దొంగిలించిన పశువులను స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ ముద్దాయిలకు ఈ సంఘటనతో పాటు పలు దొంగతనాలలో పాత్ర ఉందని ఆయన తెలిపారు. స్వాధీనం చేసుకున్న పశువులను సదరు యజమానులను గుర్తించి వారికి అప్పగిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాచర్ల సిఐ షేక్ నజీర్ భాష, వెల్దుర్తి ఎస్సై సమందర్ వలి, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాకు ఓటు వేసి గెలిపించాలి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజినేయులు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 20, పల్నాడు జిల్లా, వినుకొండ.

పట్టభద్రుల ప్రగతి కోసం ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి తొలి ప్రాధాన్యత ఓటును వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరారు. ఆలపాటికి అఖండ విజయం చేకూర్చుదామని గౌరవ చీఫ్ విప్ జీవి ఆంజినేయులు గురువారం నూజండ్ల గ్రామంలో మధ్యాహ్నం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ పట్టభద్రులను కలిసి కరపత్రాలను అందజేసి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొనిజేటి నాగశ్రీను రాయల్ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ కట్ట ప్రెసిడెంట్లు..!! మెంబర్లు..!! చెరువు ఆక్రమణ అడ్డుకోలేరా..??

**ఆక్రమణకు గురైన ఇరిగేషన్ భూముల్ని.. భూ బకాసురులకు తొత్తులుగా పనిచేస్తున్నార.**

**ఇరిగేషన్ భూములను భూబకాసురులు మింగేస్తున్న, పట్టించుకోని ఇరిగేషన్ డిపార్ట్మెంట్..!!**

**రెవిన్యూ డిపార్ట్మెంట్..!! హాయ్ కట్ట ప్రెసిడెంట్ లు..!! కలెక్టర్, జెసి, ఆర్డిఓ.**







అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఫిబ్రవరి 20 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోఓబులవారిపల్లి మండలం. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓబులవారిపల్లి మండల సమితి ఆధ్వర్యంలో మండల్ తాసిల్దార్ కి చెరువు తట్టు పరంబోకు భూములను కాపాడాలని వినతిపత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికిభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూ రి నాగమ్మ . డి హెచ్ పి ఎస్ ఏరియా కార్యదర్శి మోడీ శివయ్య. హాజరు కావడం జరిగినది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఓబులవారిపల్లి మండలం లో చిన్న వరం పాడు పంచాయతీ రెవెన్యూ సర్వే నెంబర్ 25 62 లో సుమారు19 ఎకరాల చెరువు తట్టు భూమి "నాగినేని రమేష్ నాయుడు" ఆధ్వర్యంలో కొంతమంది రాజకీయ నాయకులు అండ దండలతో భూ బకాచూరులు కబ్జా చేసి రాత్రికి రాత్రి యంత్రాలతో సదులు చేసి ముళ్ళ తంతి తీసి అరటి పిలకలు. బొప్పాయి పిలకలు.మామిడి చెట్లు నాటుతున్న కూడా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ భూకబ్జాదారులు ఇచ్చిన ముడుపులు తీసుకొని పట్టించుకోకుండా వ్యవహరిస్తూ రైతులకు ద్రోహం చేస్తున్నారని అన్నారు.. 22 పంచాయతీల్లో ఎక్కడ చెరువు గట్టు. వంక పరంబోకి. వాగు పరంబోకి. ఇలాంటి భూములను భూ బకాచూరులు కబ్జా చేసి రాత్రికి రాత్రి ముళ్ల తంతి తీసి. భూములను ఆక్రమించుకున్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఉన్నారా.. లేరా.. ఇరిగేషన్ వారు రైల్వే కోడూరు లో ఉంటే వారు భూములను కాపాడుకోలేని పరిస్థితుల్లో ఉన్నట్లయితే, ఉద్యోగాలకు రాజీనామా చేసి ప్రభుత్వానికి. భూ కబ్జాదారులకు తొత్తులుగా ఉండాలని అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో చెరువులు కింద. కుంటలు కింద రైతులు వేలమంది పంటల పండక కష్ట పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. చెరువులు. కుంటలు కబ్జాలకు





గురైనందువలన రైతులకు నీటిమట్టం తగ్గిపోయి రైతులకు నీళ్లు లేక పొలాలు లో కంపచెట్లు మొలుస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం. మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు భూ కబ్జా చేసిన వారిపై కేసులు కట్టి వారిని కఠినంగా శిక్షించి రైతులకు న్యాయం చేయవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా మేము తెలియజేసుకుంటున్నాము లేని పక్షాన రైల్వే కోడూరులో ఇరిగేషన్ కార్యాలయం దగ్గర తహసిల్దార్ కార్యాలయం దగ్గర రైతులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిక చేస్తున్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డి హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల నాగేశ్వరరావు రైతులు ఆర్ల నరసింహులు. బొమ్మి శ్రీనివాసులు. బొమ్మి చెంగయ్య కొంతమంది రైతులు పాల్గొన్నారు

## బ్యాంకర్లు విరివిగా రుణాలు అందివ్వాలి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 20:-

బ్యాంకర్లు జిల్లాలోని రైతులకు,చేనేత కార్మికులకు, ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల అర్హులైన ప్రజలకువిరివిగా రుణాలు అందివ్వాలని కలెక్టర్ చేతన్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన 2024,2025 ఆర్థిక సంవత్సరమున కు సంబంధించి లక్ష్యసాధన ప్రగతిపై బ్యాంకర్లు,వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీ క్షసమావేశం నిర్వహించి పలుసూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని అర్హులైన వారికి రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాల న్నారు. బ్యాంకర్ల భాగస్వామ్యంతో జిల్లాలో స్థిరమైన వృద్ధిరేటు సాధ నకు కృషి చేద్దామన్నారు. అర్హులైన వారికి స్టాండప్ ఇండియా పీఎంఈజీపీ,చేనేత కార్మికులకు రుణాలకు అందజేయాలని తెలిపారు. పీడీ డీ ఆర్ డీ ఏ,మెప్మా మరియు బ్యాంకర్లతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించ డానికి లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని తెలిపారు.పీఎం విశ్వకర్మ శిక్షణ పూర్తి చేసిన లబ్ధిదారులు 2000 మంది ఉన్నారు వారికి అర్హత మేరకు రుణాలు అందించడానికి లీడ్ మేనేజర్కు జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు .వచ్చే మంగళవారం లోపల నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నాబార్డ్ ఆధ్వర్యంలో ఏ పథకాలు అమలు చేస్తున్నారో వాటికి సం బంధించిన సమావేశాలు త్వరలో త్వరలో నిర్వహించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ ను ఆదేశించారు.బ్యాంకర్లకు ప్రతి మూడు నెలలకు కేటాయించిన లక్ష్యాలను 100% పూర్తి చేయాలి లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహించరాదు అర్హత గల పశుసంవర్ధక మరియు మత్స



శాఖలకు చెందిన రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు అంద జేసేందుకు చర్యలు తీసుకోవాలని,ఇందుకు సంబంధించి కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా ఎల్డీఎం ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజీల కోసం లక్ష్యాలను ప్రభుత్వం కేటాయించిందని ఆ కేటాయింపులు పొందిన బ్యాంకులన్నీ కూడా నిర్దేశిత గడువులోపు లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు.వివిధ పథకాలకు చెందిన లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న వారికి నోటీసులను జారీ చేస్తున్నామని రాబోయే సమావేశంలో వారికి కేటాయించిన లక్ష్యాలను సాధించకపోతే సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు లేఖల ద్వారా బ్యాంకర్ల యొక్క పనితీరు బాగోలేదని తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ బ్యాంక్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు,పట్టు పరిశ్రమ శాఖ జేడీ పద్మావతి,ఏపీ ఎంఐపీ పీడీ సుదర్శన్,ఎల్ డీ ఎమ్ రమణ కుమార్,ఉద్యానవన శాఖ చంద్రశేఖర్,మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి,డిక్కీ ప్రతినిధి వెంకట్ రమణగిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి,శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ,బ్యాంకు మేనేజర్లు, నాబార్డ్ మేనేజర్ అనురాధ ఇతర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి గెలుపు కోసం యాగంటి అలుపెరగని ప్రచారం.

**ఆలపాటికి మద్దతుగా అన్ని వర్గాల వారిని ఓట్లు అభ్యర్థిస్తున్న యాగంటి.**



జన సముద్రం న్యూస్ మాచర్ల ఫిబ్రవరి 20.ఉమ్మడి కృష్ణా,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపుకు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. మాచర్ల నియోజకవర్గం లోని అన్ని రంగాల వారిని ఓట్లు అభ్యర్థిస్తూ తమ అమూల్యమైన ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేయాలని పట్టబద్దుల ఓటర్లను కోరుతున్నారు. ఇందులో భాగంగా గురువారం మాచర్ల పట్టణంలోని జర్నలిస్టులను, డాక్టర్లను,మెడికల్ షాపుల నిర్వాహకులను,కెసిపి ఉద్యోగులను కలిసి కరపత్రాల ద్వారా ఓట్లు అడుగుతున్నారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామ మూర్తి కార్యాలయానికి చేరుకొని అక్కడ జర్నలిస్టులను తమ ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజేంద్రప్రసాద్ లాంటి నాయకులను శాసనమండలికి పంపిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, ప్రైవేట్ రంగాల్లోని విద్యా వ్యవస్థ,వాటిలోని ఉద్యోగులు,మహిళలు, నిరుద్యోగులు, కార్మికులు,రైతులు, వ్యాపార వ్యవస్థల సంక్షేమమే లక్ష్యంగా పని చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. గత వైసీపీ పాలనలో యువత, ఉద్యోగులు, పెన్షనర్లు, వ్యాపారులు, రైతులు, మహిళలు, తీవ్రంగా నష్టపోయారని, కాలేజీలు, యూనివర్సిటీలు, ప్రైవేటు విద్యా సంస్థలు బాగా దెబ్బతిన్నాయని, ఏటా డీఎస్సీ జరుగుతుందన్న హామీపై జగన్ మాటతప్పి మడమతిప్పరన్నారు.అంతేకాకుండా వైసీపీ పాలనలో రివర్స్ పిఆర్సి ఇచ్చారని, గ్రూప్-1 పరీక్షలు కూడా అవినీతిమయం చేశారన్నారు. కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేసి పెట్టుబడులను పొరుగు రాష్ట్రాలకు తరిమేశారని అన్నారు. పట్టభద్రులలో 24 శాతం నిరుద్యోగం పెరిగి దేశంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. రైతు రుణమాఫీ, పసుపు, కుంకుమ వంటి పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఫీజు రియంబర్స్మెంట్ వంటి విద్యా పథకాలకు జగన్ ప్రభుత్వం ఆరువేల కోట్లు రూపాయల బకాయిలు



పెట్టిందన్నారు. అవినీతితో రాష్ట్ర ఖజానాని దివాళ చేయించి ఉద్యోగులు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు ఇవ్వలేదన్నారు. 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు కల్పించగల ప్రజా రాజధాని అమరావతిని విధ్వంసం చేశారన్నారు. తిరిగి చంద్రబాబునాయుడు హయాంలో మరళా రాజధాని పనులు మొదలుపెట్టి శరవేగంగా పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో అధికారానికి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం కేంద్రం తోడ్పాటుతో అగాధంలో ఉన్న రాష్ట్రాన్ని ఒడ్డుకి చేర్చిందన్నారు. తెలుగువారిని అగ్రస్థానంలో నిలపటమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ 2047ను ప్రభుత్వం ప్రకటించిందన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో రూ.850 కోట్లతో గుంతల పడిన రోడ్లకు మరమ్మతులు చేపట్టి,రూ 4500 కోట్లతో గ్రామాలలో సిసి రోడ్లను, మౌలిక వసతులను కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.పట్టభద్రుల ప్రగతి కోసం ఉమ్మడి కృష్ణా,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు ఒకటో నెంబర్ పై ఓటు వేసి ఆయనను గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన విలేకరులకు కరపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తిక్కా కొండలు యాదవ్, వంగేపరపు కోటేశ్వరరావు, దుర్భాకుల ప్రసాదు,మాచర్ల ఏసోబు, ఎస్టీ సంఘ నాయకులు దేవరశెట్టి బ్రహ్మం, జర్నలిస్టులు మాగులూరి రాంబాబు, పఠాన్ జాన్ ఖాన్,పాగళ్ళ పూర్ణచంద్ర రావు, బొట్ల శ్రీనివాసరావు,ఎల్ సంతోష్, బుచ్చిబాబు,ముక్కంటి,చంద్రశేఖర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే జూలకంటి కి వినతి పత్రం అందజేసిన అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 20, వెల్దుర్తి.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి అయన నివాసం వెల్దుర్తి గ్రామం మండలం లో అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణ న్యాయం చేయాలని, ఈనెల 28/02/25న జరుగబోవు బడ్జెట్ సమావేశంలో మాట్లాడాలని తెలియజేస్తూ 19.2.2025 అనగా బుధవారం పల్నాడు జిల్లా కార్యదర్శి వి. మధుసూదనరావు, సహాయ కార్యదర్శి నరమాల చంద్రయ్య, కొత్త నాగేశ్వరరావు,టి.శేషయ్య వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# సత్రశాల దేవస్థానంలో ఎమ్మెల్యే జూలకంటి దంపతుల ప్రత్యేక పూజలు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 20, రెంటచింతల.
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండల పరిధిలోని ప్రముఖ శైవ క్షేత్రమైన సత్రశాల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో గురువారం మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి, శోభారాణి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మల్లికార్జున స్వామి వార్లకు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు చిట్టేల మల్లికార్జున శర్మ ఎమ్మెల్యే దంపతులను ఆలయం మర్యాదలతో సత్కరించి వేద



ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శివరాత్రి రోజున భక్తులకు సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి : ఎమ్మెల్యే జూలకంటి





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 20, రెంటచింతల.
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలం లోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని మాచర్ల శాసనసభ్యులుజూలకంటిబ్రహ్మానందరెడ్డిఅధికారుల కు సూచించారు. గురువారం సత్రశాలలోని దేవాలయ ప్రాంగణంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యూలైన్లను పరిశీలించారు. కృష్ణానది స్నానాల ఘాట్ల వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. తిరునాళ్ళ సందర్భంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా పోలీసు బందోబస్తు పటిష్ట పరచాలన్నారు. భక్తులకు మొదటి ప్రాధాన్యతను ఇస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామి వార్లను దర్శించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చంటి పిల్లలతో వచ్చే వారికి క్యూలైన్ లో ఉన్నవారికి మంచినీరు, మజ్జిగ అందించాలని సూచించారు.
వివాదాలకు తావివ్వకుండా ప్రశాంతంగా తిరునాళ్ళ మహోత్సవం, లింగోద్భవ కార్యక్రమం కళ్యాణ మహోత్సవం జరిగేలా ప్రతి ఒక్కరు పరస్పరం సహకరించుకొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

# చింతలపూడి మండలం లో నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడి





జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 20
ఏలూరు జిల్లా చింతలపూడి
చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల చింతలపూడి పట్టణ పరిధిలో గల ఒడ్డురుగూడెం గ్రామస్తుడైన మల్లె మారేశ్వర్ రావును ఐదు లీటర్ల నాటు సారాయితో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ సిఐ,ఎస్ఐ మరియు సిబ్బంది తో కలిసిఅరెస్టు చేయడమైనది. అదేవిధంగా ఈరోజు ఏలూరు ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్ ఫోర్స్ టీమ్ ఎస్సై మహమ్మద్ ఆరిఫ్ మరియు వారి సిబ్బందితో కలిసి చింతలపూడి మండలం రాఘవపురం గ్రామంలో దాడులు జరిపి నాటు సారా విక్రయదారుడు అయిన ఇంజమూడి రాంబాబును మరియు అతనికి నాటు సారా సరఫరా చేసే నాగిరెడ్డిగూడెం గ్రామస్తుడైన భూక్య శ్రీనును అరెస్టు చేసి వారి వద్ద నుండి 25 లీటర్ల నాటు సారాయి మరియు సారాయి రవాణా చేయుచున్న మోటార్ సైకిలు ను స్వాధీన పరుచుకోనీ కేసు నమోదు చేయడమైనది!
అలాగే రాఘవాపురం గ్రామం పాత నాటు సారాయి ముద్దాయి అయినా ఇంజమూడి రాంబాబును చింతలపూడితాసిల్దార్సమక్షంలోబైండోవర్చేయడమైనది..
ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు,అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

# మతిభ్రమించి మాట్లాడుతున్న మాజీ సిఎం జగన్ : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 20
, రెంటచింతల మండలం.
జగన్మోహన్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నట్లు ఉందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండల పరిధిలోని సత్రశాలలో మండల పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం జగన్ రెండుసార్లు యాత్రలు చేశారని మొదటి యాత్ర జైలులో ఉన్న పిన్నెల్లిని పరామర్శించి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతాడని అన్నారు. అతడు ఏ కేసులో జైలుకు వెళ్ళాడో తెలుసా జగన్ అని ప్రశ్నించారు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఈవీఎంలను ధ్వంసం చేసిన వ్యక్తిని పరామర్శించాడని అన్నారు. వినుకొండలో రౌడీ షీటర్ చనిపోతే అక్కడికి వెళ్లి శవరాజకీయాలు చేయడంతో పాటు శాంతి భద్రతల



గురించి వల్లే వేస్తాడని అన్నారు. తన హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి విద్యుత్ చార్జీల పేరుపై ఆందోళనలకు పిలుపునిస్తాడని జగన్ హయాంలో మిర్చి గిట్టుబాటు ధర 7000గా నిర్ధారిస్తూ జీవోలు ఇచ్చి ఇప్పుడు డబ్బా బ్యాచ్ తీసుకువెళ్లి మద్దతు ధర అంటూ మొసలి కన్నీరు కారుస్తూ ఉండటంతో అతని మానసిక స్థితిపై జాలి వేస్తుందని అన్నారు. దళితులను కిడ్నాప్ చేసిన కేసులో జైలుకు వెళ్లిన వ్యక్తిని పరామర్శించి అందాల గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. తను చేసింది తప్పులెక్కడ బయటపడతాయని అసెంబ్లీకి రాకుండా తప్పించుకొని తిరుగుతున్న వ్యక్తి పులివెందుల ఎమ్మెల్యే జగన్ దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి సమస్యలు మీద చర్చించాలని సవాల్ విసిరారు. వైసీపీ కార్యకర్తలు నాయకులు గూండా గిరి దౌర్జన్యాలు చేయాలని చూస్తే ప్రజలు గుడ్డలు విడదీసి కొడతారని అన్నారు. వైసీపీకి గడచిన ఎన్నికల్లోనే ప్రజలు గుడ్డలూడదీశారని అయినా వారికి బుద్ధి రాలేదని గుడ్డలూడదీస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. వైసిపి 1.0 లోనే గోరంట్ల మాధవ్ గుడ్డలూడదీసి చూపించగా సంబరాలు రాంబాబు గంట అరగంటలను చూసి ప్రజలు అసహ్యించుకున్నారని 2.0 ఓపిక ప్రజలకు లేదన్నారు.

# జగరాజుపల్లి నందు రీ సర్వే పనులను పరిశీలించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్ పి సిసోడియ





పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 20: – జిల్లాలో పర్యటన ముగించుకుని గురువారం ఉదయం రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి జగరాజుపల్లి సర్వేనెంబర్ 73 నందు బ్లాక్ నెంబర్ 3,200 ఎకరాల భూమిని సర్వే పక్రియను రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్ పి సిసోడియ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్,జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. చిన్నపరెడ్డి భూమి నందు జరిగే రీ సర్వే పనులను పరిశీలించారు. 15 మంది రైతులు ఈ బ్లాక్ నందు ఉన్నారని సంబంధిత అధికారులు కార్యదర్శికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ,ఎడి సర్వేయర్ పి విజయశాంతి భాయ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా కడపకు బయలుదేరి వెళ్లారు.

# నల్లమాడ లో గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నల్లమాడ,జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 20:
నల్లమాడ కేంద్రంలోని గిరిజన బాలుర సంక్షేమ వసతి గృహాన్ని ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి తనిఖీ చేశారు. పుట్టపర్తి నుంచి అమడగూరు లో గృహప్రవేశానికి వెళ్తున్న సందర్భంగా నల్లమాడ గిరిజన బాలుర సంక్షేమ వసతగృహాన్ని గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
సంక్షేమవసతిగృహంలోమెనూఅడిగితెలుసుకున్నారు. విద్యార్థులకు వసతి గృహంలో అందిస్తున్న ఆహారాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు వడ్డించారు. అంతకుముందు విద్యార్థులకు మనిషి జీర్ణాశయం ప్రక్రియపై విధానం పై వాక్యాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బోధించారు. ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్ కు డైనింగ్ హాల్ లేదని మంజూరు చేయాలని హాస్టల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను కోరారు తప్పకుండా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నల్లమాడ టిడిపి కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,అరవింద్ బాబు,మస్తాన్,హరి,మహేందర్ నాయక్,ఎం.రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.





# చింతలపూడి మండలం ప్రగడవరం లో బేతి నవీన్ -కుసుమ లా వివాహ విచ్చేసిన సొంగా రోషన్ కుమార్ గంటా మురళి



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
చింతలపూడి ఫిబ్రవరి 20
వేడుక కు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళు ఒకరినొకరు అర్థం చేసుకొంటూ చిలుక గోరింక లాగా ఉండాలి అని దీవించిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ అయన సతీమణి విజయ
ఈ కార్యక్రమం లో శాసన సభ్యులతో పాటు మాజీ శాసన సభ్యులు శ్రీ ఘంటా మురళి మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జగ్గవరపు. ముత్తారెడ్డి జనసేన చీదరాల మధుబాబు ప్రగడవరం గ్రామ కమిటీ తాలూరి చినబాబు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

**- పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసా**
**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి, ఫిబ్రవరి 20:–జనసముద్రం న్యూస్
సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
గురువారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన రూ 191913/– రూపాయల చెక్కును సంబేపల్లి మండలం,



సంబేపల్లి టౌన్ కు చెందిన యండపల్లి శ్వేత, బాధితురాలికి అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ....
పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు.
పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందన్నారు.
ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు కలకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ఆయనకు ప్రజలందరూ ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించారు .

# తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించిన నారాయణ విద్యార్థుల ప్రతిభ

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
ఫిబ్రవరి 20 జన సముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోనే ఎస్ కే స్పోర్ట్స్ అకాడమీ లోని నారాయణ విద్యార్థులు ఈనెల 1 2 3 తేదీల్లో జరిగిన జేఎన్టీయూ కె ఇండోర్ స్టేడియంలో బ్లాక్ బెల్ట్ సెలక్షన్ నిర్వహించారు అందులో నారాయణ ఇంగ్లీష్ మీడియం లో చదువుతున్న విద్యార్థులు వై లాస్య (తొమ్మిదవ తరగతి) ఈ కేదార్ విహారి తన ప్రతిభను కనబరిచి సర్టిఫికెట్ మరియు ఐడి కార్డు ని కైవసం చేసుకున్నారు అని ఎస్కే స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్ ఎస్.కె మూల తెలిపారు వీరిని నారాయణ ఫౌండర్ వెంకటసుధీర్ అభినందించారు మరియు స్కూల్



యాజమాన్యం ఏజీఎం డి శంకర్, ఆర్ ఐ టి మల్లికార్జున, ఏడి రాజేష్ కుమార్, పి ఈ టి శ్రీకాంత్ అభినందించడం జరిగినది అని చెప్పుకొచ్చారు

# 17వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి. 20.
సమస్యలు పరిష్కరించేందుకే వార్డు పర్యటనలు:
గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములి
17వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే....
ప్రజలతో మమేకమవుతు ద్విచక్ర వాహనంపై తిరిగిన ఎమ్మెల్యే రాము దృష్టికి తమ సమస్యలు తీసుకొచ్చిన స్థానికులు
నేరుగా వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి సత్వర పరిష్కారానికి కృషి చేసేందుకే వార్డు పర్యటనలు నిర్వహిస్తున్నానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.
గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబుతో కలిసి ఎమ్మెల్యే రాము పట్టణంలోని 17వవార్డులో..గురువారంవిస్తృతంగా పర్యటించారు.
ప్రజలతో మమేకమవుతూ ద్విచక్ర వాహనంపై తిరిగిన ఎమ్మెల్యే రాము దృష్టికి స్థానికులు తమ సమస్యలు తీసుకువచ్చారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము.. పలు సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి తక్షణ చర్యలు తీసుకున్నారు... ఇతర సమస్యలను కూడా త్వరగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు.
క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకే గ్రామాల్లో మరియు పట్టణంలోని వార్డుల్లో స్వయంగా పర్యటనలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. వార్డులకు వచ్చినప్పుడు తనను కలవలేకపోయినప్రజలు...ప్రజావేదికకార్యాలయం లో తమ సమస్యల అర్జీలను ఇవ్వవచ్చన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వ్యక్తిగతంగా నేను, ప్రజా వేదిక కార్యాలయం నిరంతరం పనిచేస్తామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.
ఎమ్మెల్యే రాము పర్యటనలో 17వ వార్డు కూటమి నాయకులు, వార్డు పెద్దలు పాల్గొన్నారు.





# చత్రపతి శివాజీ కబడ్డీ టోర్నమెంట్ విజేతగా గోకవరం టీమ్...

## విజేతలకు నగదు బహుమతి, ట్రోపీలను అందజేసిన కంబాల శ్రీనివాసరావు







గోకవరం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 20: చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, చత్రపతి శివాజీ ఫాలోవర్స్ పర్యవేక్షణలో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణంలో ఈ నెల 13వ తేదీన అంగరంగ వైభవంగా ప్రారంభించిన, కబడ్డీ టోర్నమెంట్ బుధవారం రాత్రి ముగిసింది. ఫైనల్ పోటీలు పోటా పోటీగా జరిగాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి, క్రీడాకారులు, ప్రేక్షకులు అధిక సంఖ్యలో తరలివచ్చి, ఈ పోటీలను వీక్షించారు. తొలిత చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం, స్వాతంత్ర్య పోరాటంలో చత్రపతి శివాజీ చేసిన సేవలను కొనియాడారు. ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అవలంబించుకోవాలని సూచించారు. ఫైనల్ పోటీల్లో చత్రపతి శివాజీ మహారాజ్ వారియర్స్ గోకవరం టీమ్, గంగంపాలెం టీమ్లు పోటీ పడగా, చత్రపతి శివాజీ మహారాజ్ వారియర్స్ గోకవరం టీమ్ విజేతగా నిలిచింది. పోటీల్లో క్రీడాకారుల స్ఫూర్తిని మెచ్చి మొదటిలో విజేతలకు కంబాల శ్రీనివాసరావు ప్రకటించిన, నగదు బహుమతి కన్న ఎక్కువ నగదును ప్రకటించారు. విన్నర్స్ కన్న ఫైనల్ వరకు పోరాడి ఓడినా టీమ్లకే ఎక్కువ ప్రైజ్ మనీని అందజేశారు. మొతటి విజేత గోకవరం టీమ్ కి 25,000 వేలు, రెండోవ విజేత గంగంపాలెం టీమ్ కి 32,333, మూడో విజేత ఫజిల్లాబాదు టీమ్ కి 26,333 నాలుగోవ విజేత బావోజీపేట టీమ్ కి 20,333 రూపాయలు నగదు బహుమతితో పాటు ట్రోపీలను కంబాల శ్రీనివాసరావు అందజేశారు. అలాగే బెస్ట్ రైడర్ సాయి కుమార్ (గోకవరం), రెండు వేలు, బెస్ట్ డిఫెండర్ నాని (గంగంపాలెం) రెండు వేలు, బెస్ట్ ఆల్ రౌండర్ బాలు (ఫజీల్లాబాద్ )రెండు వేలు, అలాగే క్వాటర్ ఫైనల్స్ లో రన్నింగ్ టీమ్స్ కామరాజుపేట, శ్రీరంగపట్నం, గాదెలపాలెం, తుంగపాడు టీమ్లకు ఒక్కొక్కరికి 6,250 చొప్పున 25,000 వేలు నగదు బహుమతి, ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రామసేన సభ్యులు వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, సతీష్, నరేష్, గణేష్, బీజేపీ దళిత యువత, తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర యస్ సి,యస్ స్టి చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీసభ్యుడుని కలిసిన సాకే గోవింద్,మరియు పామిడి జనసైనికులు

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 20 ( పామిడి ) పామిడి మండలానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రియల్ కమిటీ సభ్యులు రాజమహేంద్రనాథ్ పామిడి కి రావడం తో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సాకే గోవిందు జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాజమహేంద్ర తో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాల వేసి అదేవిధంగా పామిడిలో పెద్ద సంఖ్యలో ఎస్సీ ఎస్టీ కులాల ప్రజలు ఉండడం చేత రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ఉపయోగించుకునే విధంగా ఎస్సీ ఎస్టి కార్పొరేషన్, స్టాండ్ ఆఫ్ ఇండియా, వివిధ పరిశ్రమ నుండి లబ్ధి పొందే విధంగా ఉపయోగించుకోవడానికి అవకాశం కల్పిస్తామని పామిడి పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నందు జరిగినది త్వరలో పామిడి మండలానికి పరిశ్రమను నేల కొలపడానికి ప్లీనరీ మీటింగ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు




ఈసమావేశాలకుసహాయ సహకారాలు అందిస్తామని ఇండస్ట్రియల్ గా యస్సీ ,ఎస్టి , మహిళలు ఎదగాలని రాజా మహేంద్రనాథ్ ఎస్సీ ఎస్టీ మార్టిన్



కమిటీ సభ్యులు సాకే గోవింద్ కోరడం జరిగింది కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు జి.కొట్టాల సూర్యనారాయణ, నక్కల రామాంజనేయులు, జైభీమ్ రాజేష్, నక్కల నవీను, ఎర్రి స్వామి, గోపాలు, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిమూలం యామయ్య మృతదేహానికి నివాళులర్పించిన యనమల మదన్ మోహన్





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం నుంచి ఫిబ్రవరి 20 లక్కిరెడ్డిపల్లిమండలం మర్రిచెట్టు వద్దనివాసంఉంటున్నఆదిమూలంచిన్నప్ప మూడవ కుమారుడు ఆదిమూలం యామయ్య గత కొంతకాలంగా అనారోగ్య కారణంగా బెంగళూరులో హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటూ బుధవారం రాత్రి 11:30 నిమిషాలకు స్వర్గస్తులైనారు గురువారం సాయంత్రం అంత్యక్రియలు జరుగుతాయని తెలుగుదేశం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న టిడిపి మండల ఇన్చార్జ్ యనమల మదన్మోహన్ యామయ్య మృతదేహానికి నివాళులర్పించడం జరిగింది మదన్ మోహన్ మాట్లాడుతూ యామయ్య చనిపోవడం అనంతపురం గ్రామంలోపార్టీకి తీరని లోటుని, ఆయన బిడ్డలకు, సోదరులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను అన్నాడు అలాగే పార్టీ తరఫున ఆయన కుటుంబానికి మా అండదండలు ఉంటాయని తెలియజేశాడు కుటుంబ సభ్యులందరినీ పరామర్శించాడు ఈ కార్యక్రమంలో ఆదిమూలముకులు కుటుంబ సభ్యులు, స్నేహితులు బంధువులు, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

# నందివాడ మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు ఏడుగురికి 70 వేల రూపాయిలు జరిమానాలు



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి. 20. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు 70 వేల రూపాయిలు జరిమాన జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గంగాధర్ రావు వారి ఆధ్వర్యం లో గుడివాడ డీఎస్పీ వి ధీరజ్ వినీల్ ఆదేశాలతో సిఐ సోమేశ్వరావు పర్యవేక్షణలో నందివాడ ఎస్సై శ్రీనివాస్ ఈ నెలలో మండలంలోని వాహనాలు తనిఖీ చేయగా ,మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న ఏడుగురు వ్యక్తులను కోర్టు లో హాజరుపరిచి ఏడు వాహనాలపై ఒక్కొక్కరికి 10వేల రూపాయిలు చొప్పున 70వేల రూపాయల నగదు కట్టించడం జరిగినది. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్ఐ కే.శ్రీనివాస్ హెచ్చరికలు జారీ చేశారు.

# స్టేట్ గెస్ట్ హౌస్ లో మంత్రికి వినతి పత్రాలు ఇచ్చిన పలువురు బాధితులు



రాయచోటి, ఫిబ్రవరి 20:జనసముద్రం న్యూస్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి గురువారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు నియోజకవర్గంలోని పలువురు బాధితులు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు.

ఈ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వీటి పరిష్కారానికి సత్వర చర్య చేపడుతామని బాధితులకు హామీ ఇచ్చారు.

ఇందులో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయి. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు తెలియజేసి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

# ప్రతీ విద్యార్థి పాఠ్యపుస్తకాలను క్షుణ్ణంగా చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి. 20. గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గుడివాడ ఏజికే మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో పాఠ్యాంశాలు వారి అభిరుచులతో ముఖాముఖి నిర్వహించారు.

ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'నాకు సాధ్యమే'కార్యక్రమం ద్వారా బాల్యంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నత శిఖరాలకు చేరుకున్న మహోన్నత వ్యక్తుల గాధలను అర్థం చేసుకుని వారిని మార్గదర్శకంగా తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి పాఠ్యపుస్తకాలను క్షుణంగా చదివి అర్థం చేసుకున్నప్పుడే భవిష్యత్తులో పోటీ పరీక్షలో రాణిస్తారన్నారు. నోట్స్ లను బట్టిపట్టే విధానానికి స్వస్తి పలకాలని పార్టీ పుస్తకాలను చదువుకునే విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. బాల్యంలో అనేక కష్టాలు ఎదుర్కొని ఉన్నత శిఖరాలకు చేరుకున్న సచిన్ టెండూల్కర్, జెఆర్డి టాటా, వంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బట్టి పట్టే విధానానికి స్వస్తి పలకాలన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా కళాశాలలో చదువు కోకుండా ప్రైవేట్ గా డిగ్రీ పాసై ఐఏఎస్ సాధించిన తన తోటి మిత్రుని గాదను విద్యార్థులకు వినిపించి, కార్పొరేట్ పాఠశాలలోనే చదివితే ఐఏఎస్ సాధించగలమని అపోహను విడనాడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉద్యోగులు కేంద్ర సర్వీసులలో అత్యున్నత స్థాయిలో ఉన్నారని కలెక్టర్ డీకే బాలాజీ ఈ సందర్భంగా విద్యార్థులతో అన్నారు.

# బలభద్రపురం గ్రామంలో ఉచిత క్యాన్సర్ మెడికల్ క్యాంపు




జనసముద్రంన్యూస్: బిక్కవోలు, ఫిబ్రవరి:20 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామ మరియు పరిసర ప్రాంతాలలో ఎక్కువగా క్యాన్సర్ మహమ్మారి బారిన పడ్డవారు చాలామంది ఉన్నారు.ఈ విషయమై గ్రామ పెద్దలు, నాయకులు, యువత గ్రామ పంచాయతీ వారి సహకారంతోకాకినాడ " ట్రినిటీ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలోనల్లమిల్లి బుచ్చిరెడ్డి పర్యవేక్షణలో బలభద్రపురం దేవిసెంటర్, మిల్లు సోమిరెడ్డి కాంప్లెక్స్ వెనుక,రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఉచిత క్యాన్సర్ మెడికల్ క్యాంపు ఫిబ్రవరి 22 శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1వరకు నిర్వహించడం జరుగుతుంది.ఈ క్యాంప్ నందు .డాక్టర్స్ రోగులను పరీక్షించి క్యాన్సర్ కి సంబందించిన, అవసరమైన అన్ని పరీక్షలు ఉచితంగాచేసి మందులు మరియు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. ఈ సదా అవకాశాన్ని బలబద్రపురం మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ తప్పకుండా సద్వినియోగం చేసుకుని అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయించుకుని మీ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరుతున్నారు. ఈ క్యాంపు గురించి వివరాల కోసం 9949112717 కాల్ చేసి తెలుసుకోవచ్చని సీనియర్ జర్నలిస్ట్,బిక్కవోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం. అశోక్ తెలియజేశారు.

# అన్నమయ్య జిల్లా, నిమ్మనపల్లి మండలం, పిట్టావాండ్ల పల్లిలో నాటుసారాను పట్టివేత

జనసముద్రం న్యూస్ నిమ్మనపల్లె, 20 ఫిబ్రవరి 2025: 20ఫిబ్రవరి2025 వ తేదీ ఉదయం 9:30 am గంటల సమయంలో నిమ్మనపల్లి మండలం, రెడ్డివారి పల్లి పంచాయతీ, పిట్టావాండ్లపల్లి గ్రామానికి సమీపంలోని చెట్ల పొదల లో పిట్టావాండ్లపల్లి గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ జుబేర్ వద్ద 10 లీటర్ల నాటు సారాను పెట్టుకొని ప్రజలకు అమ్ముతూ ఉండగా ఎస్సై గారికి ముందస్తు సమాచారం మేరకు అక్కడికి వెళ్లి సదరు వ్యక్తిని పట్టుకొని అతని వద్దనుండి 10 లీటర్ల నాటు సారాను దాని విలువ సుమారు 2000 రూపాయలు చేయగల దానిని స్వాధీనం చేసుకొని కేసు ఫైల్ చేసి రిమాండ్ కు తరలించడమైనది. సబ్ ఇన్స్పెక్టర్ C. తిప్పే స్వామి గారు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# నేరుశుపల్లి రామిరెడ్డి చిత్ర పాటంకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 20 రామాపురంమండలం,హాస్నాపురంగ్రామం,కొండవండ్ల పల్లికు చెందిన నేర్సపల్లి రామిరెడ్డి చిత్రపటానికి నివాళ్లు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ఆయనతో మాజీ ఎంపీపీ గడికోట ప్రభాకర్ రెడ్డి,శంకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# రమణయ్యకు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి



సంబేపల్లి, ఫిబ్రవరి 20:జనసముద్రం న్యూస్ సంబేపల్లి మండలం, దుద్యాల గ్రామం, పెద్ద జంగంపల్లికు చెందిన రమణయ్య ప్రమాదవశాత్తు కాలు ఫ్యాక్చర్ కావడంతో ఆయన వైద్య ఖర్చులకు సంబంధించి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రమణయ్య మెరుగైన వైద్యం పొంది త్వరగా కోలుకోవాలని ఆయనకు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్ లో వెలుగొండ ప్రాజెక్ట్ కు రెండు వేల కోట్ల నిధులు కేటాయించాలి.

జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 20,పుల్లల చెరువు . రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్ లో వెలుగొండ ప్రాజెక్ట్ కు నిధులు కేటాయించి వచ్చే సీజన్ నాటికి నీరు కేటాయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డికేఎం రఫీ డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన పుల్లల చెరువు తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటియుఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డికేఎం రఫీ మాట్లాడుతూ,అత్యంత వెనుకబడిన పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన వెలుగొండ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడంలో నాటి నుండి నేటి వరకు టిడిపి,వైసిపి ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఫలితంగా ఈ ప్రాంతం నిత్యం కరువు,దుర్భిక్షంతో కునారిల్లుతుందన్నారు.ఈ ప్రాంతం లో చేపట్టిన వెలుగొండ ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసి ఇరవై తొమ్మిదేళ్లు గడచిన నేటికీ ప్రాజెక్ట్



వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు.

పూర్తికాలేదన్నారు. ప్రాజెక్ట్ ను ఓట్లను దండుకోవడానికి అవకాశంగా వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొజ్జా. వెంకటేశ్వర్లు,సిపిఎం కార్యకర్తలు,రైతులుపాల్గొన్నారు.

# సిమెంటు రోడ్డును ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రామాపురం, ఫిబ్రవరి 20:జనసముద్రం న్యూస్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రామాపురం మండలం, నడిగడ్డపల్లెలో 14 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్డును ప్రారంభించారు.

ఈసందర్భంగామంత్రిమండిపల్లిరాంప్రసాద్రెడ్డిమాట్లాడుతూ .రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుందని దీంతో రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో సిమెంటు రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు.

రామాపురం మండలంలోని నడిగడ్డపల్లెలో 14 లక్షల రూపాయలతోనిర్మించినసిమెంటురోడ్డునుప్రారంభించడం జరిగిందన్నారు.

ప్రస్తుత వేసవికాలంలో గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేకచర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు.

